సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం | 09 ఏప్రిల్ 2024 | పేజీలు 08

ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా

# ఎన్నికలు జరిగేందుకు రంగం సిద్ధం

**విలేకరుల సమావేశంలో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**ప్రశాంత వాతావరణంలో హింసకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణకు చర్యలు... జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్**



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

**తిరుపతి మేజర్ న్యూస్**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ మేరకు సార్వత్రిక ఎన్నికలు 2024 ను జిల్లా లో ప్రశాంత వాతావరణం లో నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా కలదని, జిల్లాలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.కేంద్ర ఎన్నికల కమీషన్ సాధారణ ఎన్నికలు – 2024 షెడ్యూలు మార్చి 16న విడుదల చేసిన నేపథ్యంలో సోమవారం జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎన్నికల అధికారి

మిగతా 2 లో

# అక్రమ కేసులుకు భయపడే ప్రసక్తే లేదు

**- వైసిపికి ఓటమి భయంతోనే అక్రమ కేసులు**
**- మూడు పార్టీలు కలసికట్టుగా సాగితే బిజెపి జనసేన జెండాలు ఎగరవేస్తాం**
**- గెలుపే కాదు మెజార్టీ పెంపే లక్ష్యంగా పనిచేయాలి**
**- ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు పిలుపు**


ప్రచారంలో పాల్గొన్న అరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్ష నేతలను భయపెట్టాలని వైసిపి చూస్తోందని, అక్రమ కేసులుకు భయపడే ప్రసక్తే లేదని, తెలుగుదేశం, బిజెపి బలపరుస్తున్న జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు తేల్చి చెప్పారు. ఓటమి భయంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొంత మంది అధికారులను అడ్డంపెట్టుకుని గెలవాలని చూస్తోందని విమర్శించారు. సోమవారం పెద్దకాపు వీధిలోని ఓ ప్రైవేట్ హెూటల్ లో తెలుగుదేశం పార్టీ 10, 11, 26, 27, 32 వార్డుల క్లస్టర్ ఇన్చార్జి పులుగోరు మురళీకృష్ణ రెడ్డి అధ్యక్షతన ఐదు వార్డుల అధ్యక్ష కార్యదర్శులు, యూనిట్ ఇన్చార్జీలతోపాటు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ముఖ్య నేతలతో ఆత్మీయ సమావేశం జరిగింది.అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు.

మిగతా 2 లో

బాబు భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు..

# ఇక ప్రజలకు ఏం చేస్తారు ?

**ఆయన హయంలో అభివృద్ధి శూన్యం**
**రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు కిరణ్ కుమార్ రెడ్డి**
**మళ్లీ వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి**
**మేమంతా సిద్ధం సభల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**


మంత్రి పెద్దారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**సోమల,మేజర్ న్యూస్**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి సాధ్యమని,బాబు భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు,ఇక ప్రజలకు ఏం చేస్తారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.సోమవారం సోమల మండలంలోని 15 పంచాయతీలలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం రాయల్ అధ్యక్షతన సిద్ధం సభల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి గ్రామ గ్రామాన మహిళలు నిరాజనం పలికారు.అనంతరం ఏర్పాటు సభల్లో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మూడున్నర సంవత్సరాలు సీఎంగా ఉండి రాష్ట్రం విడిపోవడానికి కారకులు అయ్యారని అదే విధంగా రాజధాని లేకుండా చేశాడని అన్నారు.ౖరెతుల సంక్షేమం త్రాగు నీరు,సాగునీరు అందించాలనే లక్ష్యంతో మూడు రిజర్వాయర్ల

మిగతా 2 లో

# ఎవడైనా అడ్డొస్తే నరికేస్తాం...

అక్రమనిర్మాణాలను అడ్డుకున్న విలేకరులకు బెదిరింపులు
తమకు అన్ని అనుమతులు ఉన్నాయి..
టెంపుల్ ఇన్స్పెక్టర్ చమత్కారం... ఆక్రమణ దారులతో కుమ్మక్కు
లక్షలు చేతులు మారిన వైనం
దేవాదాయ భూములలో అక్రమ నిర్మాణాలు
మామూళ్ళ మత్తులో అధికారులు
పబ్లిక్ సర్వెంట్ అంటే ప్రజలకు జవాబుదారి లేదా?

.మీరెవరు మీకేం సంబంధము.మీరు విలేకర్లా ఐతే ఏం రాస్తారో రాసుకోండి.అసిస్టెంట్ కమీషనర్ కే ఇవ్వాల్సింది ఇచ్చాము.మరు ఏమైనా రాసుకోండి నేను మాత్రం ఇంటినిర్మాణము ఆపను.ఎవడైనా వస్తే ఇక్కడే నరికేస్తాం.ఎండోమెంట్ నుండి మాకు అన్ని అనుమతులున్నాయి

చౌడేపల్లి(మేజర్ న్యూస్)

మిగతా 2 లో






## నేడే ఉగాది..

**తెలుగువారి కొత్త సంవత్సరం విశేషాలివీ**



(ఏప్రిల్ 9న) ఉగాది పండుగ. తెలుగువారి నూతన సంవత్సరం పేరు క్రోధి నామ సంవత్సరం. క్రోధి అనే పదానికి 'కోపం కలిగించేది' అని అర్థం.

పంచాంగం ప్రకారం ప్రతి ఉగాదికి(ఉగాది..2024) ఒక్కో పేరు ఉంటుంది. 'యుగాది' 'ఆది' అనే పదాలు కలిసి ఉగాది అనే పదం ఏర్పడింది. యుగం అంటే వయస్సు , ఆది అంటే ప్రారంభం అని అర్థం. మహారాష్ట్రలో ఉగాది పండుగను 'గుడి పడ్వా' పేరుతో జరుపుకుంటారు. ఈ పండుగను బెంగాలీలు "పోయిలా బైశాఖ్", సిక్కులు "వైశాఖీ", మలయాళీలు "విషు" అనే పేరుతో సెలబ్రేట్ చేసుకుంటారు.

మిగతా 3 లో

# ఏప్రిల్ 9న తిరుమల శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం

**తిరుమల మేజర్ న్యూస్,**



తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేదీన శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరుగనుంది.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఉదయం 3 గంటలకు సుప్రభాతం, నిర్వహించి అనంతరం శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేస్తారు.



మిగతా 2 లో



## ఎవడైనా అడ్డొస్తే నరికేస్తాం

**చౌడేపల్లి మేజర్ న్యూస్...**
పట్టణం లో దేవాదాయ భూములకు కొదవ లేదు.ఐతే కొందరి కళ్ళు దేవాదాయ భూముల పై పడింది.ప్రస్తుతం ఎన్నికల నియమావళి అడ్డు ఉండటం తో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.దేవాదాయ భూములను ఆక్రమించుకొని నిర్మాణాలు సైతం చేస్తున్నారు.అక్కడికి వెళ్ళి మా ప్రతినిధి ఇంటి నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించగా గ్రూప్ ఆఫ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడుకున్నాము.మీరెవరు మీకేం సంబంధము.మీరు విలేకర్లా ఐతే ఏం రాస్తారో రాసుకోండి.అసిస్టెంట్ కమీషనర్ కే ఇవ్వాల్సింది ఇచ్చాము.మరు ఏమైనా రాసుకోండి నేను మాత్రం ఇంటినిర్మాణము ఆపను.ఎవడైనా వస్తే ఇక్కడే నరికేస్తాం.ఎండోమెంట్ నుండి మాకు అన్ని అనుమతులున్నాయి అంటూ మాట్లాడినారు.పట్టణం లో సర్వే నెంబర్ 178/1 లో 0.10 సెంట్లు,178/2లో 0.21 సెంట్లు,179/3 లో 0.24 సెంట్లు,180/2 లో 1.59 సెంట్లు భూమి కలదు.ఈ భూమిని దొరికిన వారు దొరికినట్లు దోచుకుంటున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఇంటినిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ విషయం పై మా సూర్య ప్రతినిధి చరవాణి లో గ్రూప్ ఆఫ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ కమలాకర్ కు పలు మార్లు ఫోన్ చేయగా ఆయన ఫోన్ తీయడం లేదు.ఈ విషయం ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ ఏకాంబరం కు ఫోన్ చేయగా ఆయన కూడా ఫోన్ తీయడం లేదు. కావున ఉన్నతాధికారులు తమ విధినిర్వహణ లో విధులు సక్రమంగా నిర్వర్థించని,దేవాదాయ భూములు ఆక్రమణకు గురౌతుంటే నిమ్మకు నీరెత్తినట్లున్న,ఆక్రమణదారులకు అండగా ఉన్న,తమ విధినిర్వాహణ లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

## అక్రమ కేసులుకు భయపడే ప్రసక్తే లేదు



ఈ సమావేశానికి తెలుగుదేశం, బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలకు పులుగోరు మురళీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా అరణి శ్రీనివాసులు మాట్లడుతూ పులుగోరు మురళీ అంటే రాయలసీమలో తెలియని వారు లేరన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా సాగితే తిరుపతి నియోజకవర్గంలో జనసేన, బిజేపి జెండాలు రెపరెపలాడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పొత్తుల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ కంచుకోటైన తిరుపతిని జనసేనకు కేటాయించారని తెలిపారు. కాబట్టి జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనని, పార్లమెంట్ అభ్యర్థిగా వరప్రసాద్ ను కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ప్రతిపక్షాలను బెదిరించుకోవాలని చూస్తోందని, అయితే వారి బెదిరింపులకు భయపడే వాళ్ళు ఎవరూ లేరన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డిని చిత్తుగా ఓడించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఆయన విజప్తి చేశారు. తనను గెలిపిస్తే తిరుప`తిని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు. ఎవరో భయపెడతారని ఏదో చేస్తారని భయపెట్టి వెళ్లే రకం కాదని, తనకు పవన్ ఇచ్చిన భరోసా మోడీ ఇచ్చిన ధైర్యం బాబు ఇచ్చిన భరోసాతో ముందుకు సాగుతానని తెలిపారు. అధికార పార్టీ ఆగడాలను అడ్డుకోవాలంటే తిరుపతి లో జనసేన జెండా ఎగరవేయాలని నాయ కులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆ దిశగా అడుగు లు వేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం గా తన గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు నరిసంహ యాదవ్, ఆర్సీ మునికృష్ణ, కంకణాల రజనీ కాంత్ నాయుడు, బీజేపీ నుంచి పొనగంటి భాస్కర్, శేక ర్, విజయ్, వెంకటేష్ లు, జనసేన నగర అధ్యక్షులు రా జా రెడ్డి, యమ్.కృష్ణా యాదవ్, మునిరామయ్య, మహ బూబ్ బాషా, బాల సుబ్రమణ్యం రెడ్డి, గెంజి సుధాకర్ రెడ్డి, నాగప్రతాప్, మహేష్ యాదవ్, రవినాయుడు, దేవ, సుదర్శన్ నాయడు, భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ముందస్తు రంజాన్ వేడుకలు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** చిత్తూరు నగరం లోని స్థానిక మున్సిపల్ మార్కెట్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ముక్తార్ అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి రంజాన్ వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కు రంజాన్ కఠోర ఉపవాస దీక్ష గురించి ప్రాముఖ్యత ను వివరించారు. తద్వారా క్రమశిక్షణ అలవర్చుకుంటారని, మంచి చెడు, పేదల ఆకలినీ తెలిసికుంటారు అని తెలిపారు విద్యార్థులు ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఖురాన్ సూరాలను చదివి వినిపించారు. విద్యార్థులందరికీ ఉపాధ్యాయుల తరపున జానీ నమాజులు,టోపీలు, మెహేంది ప్యాకెట్లు, తస్బీలు ఉచితంగా అందించారు. విద్యార్థినులకు స్కాఫ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రిజ్వాన, తస్మియామొయిన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు రంగం సిద్ధం

,జిల్లా ఎస్ పి కృష్ణ కాంత్ పటేల్ కలసి ఎన్నికల సన్నద్ధత, నిర్వహణ కు సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యాచరణ పై వివరాలను వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది : ఏప్రిల్ 18,నామినేషన్ల స్వీకరణ కు చివరి తేదిఏప్రిల్ 25నామినేషన్ల పరిశీలన 26.నామినేషన్ల ఉపసంహరణ 29,పోలింగ్ తేది మే13న,కౌంటింగ్ తేది జూన్04న నిర్వహించనున్నట్లు తెలిపారు.అసెంబ్లీ నియోజకవర్గాలు 7,పార్లమెంటరీ నియోజకవర్గం 1,జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య ఏప్రిల్7 నాటికి : 18,03,211 పురుషులు : 8,78,708,స్త్రీలు : 9,24,321థర్డ్ జెండర్ 182లు ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్7 నాటికి జిల్లాలో సర్వీసు ఓటర్లు 867 మంది, ఎన్ ఆర్ ఐ ఓటర్లు 278 మంది, విభిన్న ప్రతిభావంతులు ఓటర్లు: 24545 85 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల ఓటర్లు: 6594. పురుషులు : 2735, స్త్రీలు 3856.ట్రాన్స్ జెండర్లు 3.పోలింగ్ స్టేషన్ల వివరాలు..మొత్తం పోలింగ్ స్టేషన్లు : 2130,అనుబంధ పోలింగ్ కేంద్రాలు 6సహాయ అనుబంధ పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాలు 2136.అసెంబ్లీ నియోజకవరగానికి ఒక పోలింగ్ స్టేషన్ నుమోడల్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేయనున్నామని అందులో పోలింగ్ కేంద్రంలో ఉన్న అన్ని వసతులు ప్రతిబింబించేలా ఏర్పాటు ఉంటాయని, అలాగే యూత్ పోలింగ్ స్టేషన్లు 14, పింక్ బూత్ లు 7 ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.సమస్యాత్మక (క్రిటికల్) పోలింగ్ స్టేషన్ల సంఖ్య : 671, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు 7 ఉన్నాయని తెలిపారు. 50శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు సుమారు 10 వేల దాకా ఉంటారని తెలిపారు. ప్రణాళిక రూపొందించుకుని మ్యాన్ పవర్, మెటీరియల్ ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాల ద్వారా పూర్తి అవగాహన కలిగి విధులు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఎన్నికలు నిర్వహించవచ్చు అని తెలిపారు. మీడియా వారి సహకారం ఎన్నికల నిర్వహణలో కీలకం అని తెలిపారు. ఎలాంటి మోడల్ కోడ్ ఉల్లంఘనలు సహించేది లేదని తెలిపారు.అన్ని పోలింగ్ స్టేషన్ల లలో విద్యుత్, ర్యాంప్, మంచి నీటి సౌకర్యం కల్పించడం జరుగుతోందని తెలిపారు.ముఖ్యంగా.. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను కూడా సచివాలయ పరిధిలోని వాలంటీర్లను అప్పజెప్పడం లేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు చేసిన 18 మంది వాలంటీర్లను, ఒక రేషన్ డీలర్ ను, ప్రభుత్వ ఉద్యోగులు 5 మందిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో ఎఫ్ఐఆర్ నమోదు సీజర్ కేసులు 203 జరిగాయని అన్నారు. నగదు, లిక్కర్, ప్రిసియస్ మెటల్స్, ఫ్రీ బీస్ లు ఎప్పటికప్పుడు ఉల్లంఘనలు ఉంటే సీజ్ చేశారని, డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ ద్వారా సాధారణ పౌరులు, వ్యాపారులకు చెందిన నగదు తదితరాలను ఏప్రిల్ 7 నాటికి 15 లక్షలు పరిష్కరించడం జరిగిందనీ మిగిలినవి పురోగతిలో ఉన్నాయని, ప్రతి రోజూ ఈ కమిటీ 10 గంటలకు కలెక్టరేట్ నందు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సి-విజిల్ యాప్ మోడల్ కోడ్ ప్రవర్తనా నియమావళి, వ్యయ ఉల్లంఘనలు మరియు ఇతర ఏవైనా ఉల్లంఘనలను నివేదించడానికి పౌరులను అనుమతిస్తుందని వీటిని ఎప్పటికప్పుడు 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతోందని అందులో జిల్లాలో 510 నమోదు కాగా 390 పరిష్కరించడం జరిగిందనీ, 120 డ్రాప్ చేయడం జరిగిందనీ తెలిపారు. సువిధ యాప్ ద్వారా అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు మరియు ఇతర ప్రచార-సంబంధిత కార్యకలాపాలకు అనుమతులను సకాలంలో అందిస్తున్నామని, ఎన్నికల నియమావళి...షెడ్యూలు ప్రకటించిన తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదు. సభలు, సమావేశాలు, వాహనాలకు అన్ని ముందస్తు అనుమతి పొందాలని అన్నారు.వివిధ స్వీప్ కార్యక్రమాల నిర్వహించి ఓటరు వారి ఓటు హక్కును వినియోగించుకునేలా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లాలో ఓటర్లు తమ ఓటు హక్కును మే 13న వినియోగించుకోవాలని, మీడియా అన్ని రాజకీయ పార్టీలు, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వారి సహకారాన్ని అందచేయాలని కోరారు.శాంతి భద్రతలు :ఎస్.పి...జిల్లాలో ప్రశాంత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికలను నిర్వహించడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పని చేస్తున్నాయని, జిల్లాలో 4 కంపెనీల కేంద్ర బలగాలు చేరుకున్నాయని, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు గ్రామాల్లో పల్లె నిద్ర చేస్తున్నారని, సమస్యాత్మక పోలింగ్ కేంద్ర పరిధిలోని మండలాలలో కవాతు నిర్వహించడం జరుగుతోందని, గతంలో ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, వెపన్స్ అన్నింటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ తెలిపారు. 7 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 15 అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం సిద్దంగా ఉందని తెలిపారు.

మొదటిపేజీతరువాయి....

## బాబు భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు..
## ఇక ప్రజలకు ఏం చేస్తారు ?



నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగ గా కోర్టులకు వెళ్లి వాటి నిర్మాణాలు జరక్కుండా చంద్రబాబు నాయుడు అడ్డుకున్నారని ఇలాంటి రైతు ద్రోహికి ఓట్లు వేసి గెలిపిస్తాం`ని అంటూ ఆగ్రహం వ్య క్తంచేశారు. 2014 ఎన్నికల సమయ ంలో 600 అపద్దపు హామీలతో 100 పేజిల మెనిఫెస్టోను చంద్రబాబు నాయుడు విడుదల చేసినా,వాటిని అమలు చేయకుండా జన్మభూమి కమిటీల పెత్తనంతో దోచుకున్నారన్నారు.రాష్ట్ర చరిత్రలో ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చి ప్రజలను నేరుగా ఓట్లు అడిగే అర్హత ఒక్క వైఎస్సార్ సీపీకే ఉందన్నారు. చంద్రబాబు లాగా గారడి విద్యలతో ప్రజలను మోసం చేయడం జగ`న్ కు అలవాటు లేదన్నారు. నవరత్న పథకాలను పార్టీలకు, కుల మతాలకతీతంగా పేదలకు అందించామ న్నారు.సచివాలయం,ఆర్బీకే,విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించి గ్రా మాల్లో పరిపాలన వ్యవస్థను పటిష్ఠంగా ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రామాల్లో ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ ను నియమించి వారి ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకు వచ్చి అందించే కార్యక్రమం దేశ చరిత్రలో ఎక్కడా అమలు కాలేద న్నారు .అలాంటి గొప్ప కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టారని కొనియాడారు. ఇలాంటి గొ ప్ప పరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలో లేకపోతే సంక్షేమ పథకాలు,అభివృద్ధి అగిపోతుందని అన్నారు.సంక్షేమ పథకాలు కోనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని రెండవ సారి ఎన్ను కోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మే 13 న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను,రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని,జగన్మోహన్ రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప,జెట్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి,టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్,సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు,ఎంపీపీ ఈశ్వర య్య, ఏఎంసీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా,మ ండల కో ఆప్షన్ సభ్యులు మస్తాన్ సాహెబ్,పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,మండల మైనారిటీ అద్యక్షుడు మస్తాన్ వలీ,జిల్లా యూత్ కార్యదర్శి కిరణ్,నేతలు శీలం బాస్కర్, శ్రీరాములు, రమణ య్య,మొగిళప్పగారి శ్రీనివాసులు, అడుసుపల్లె సు`ంద్ర, వేముల హరినాథ్,నిరంజన్ రెడ్డి,పీఎల్ఆర్ రాజారెడ్డి,సాం బ య్య,వెంకటరమణ,బాలాజీ,గణపతి,బషీర్ ,వేణుగోపాల్ రెడ్డి,సర్వేస్వరి, జిలాని, మసూద్,శివ,అదం,రాజారెడ్డి, రవీంద్ర రెడ్డి,ఆటో ప్రసాద్, జయ రాం,శీలం గణేష్,జిల్లా సోషల్ మిడీయా కన్వీనర్ నవీణ్ కుమార్ రాజు, నియో జకవర్గ కన్వీనర్ షేక్ బాషా,సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 9న తిరుమల శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం.

ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింప చేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 9వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన అష్టదళ పాదపద్మారాధన, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవంలను టీటీడీ రద్దు చేసింది.





# కాంగ్రెస్ పార్టీ కష్టపడిన వారికి మాత్రమే అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

## కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ బత్తయ్య నాయుడు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బత్తయ్యనాయుడు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ బత్తయ్య నాయుడు మాట్లాడుతూ టికెట్ల కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ పార్టీకి సేవలందించిన వారిని విస్మరించి బయట వారికి ఎటువంటి సంబంధం లేని వారికి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం చాలా శోచనీయమని దీనిని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వ్యతిరేకిస్తున్నారు. ఇక్కడే కాకుండా రాష్ట్ర మొత్తం మీద పాత వారిని పక్కన పెట్టి ముక్కు మొహం తెలియని వారికి సీట్లు కేటాయించడం జరిగిందని దాన్ని రాష్ట్ర మొత్తం మీద కాంగ్రెస్ నాయకులు పార్టీ హై కమాండ్ సీట్లు కేటాయించిన విధానాన్ని తప్పు పడుతున్నారని అనేక రకాలుగా ప్రలోభాలకు లోబడి సీట్లు కేటాయించారని రాష్ట్రమంతటా ప్రచారం జరుగుతుందని కాబట్టి రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్ మీద దృష్టి పెట్టి గత 30 సంవత్సరాలుగా పార్టీకి అంకితమై సేవలు అందించిన నాయకులకు న్యాయం చేకూరేలా రిలీజ్ అయిన లిస్టులోని లోపాలను సవరించి తద్వారా నాయకులకు న్యాయం జరి గేలా చూడాలని కోరారు,ఈ కార్యక్రమంలో: జిల్లా కాంగ్రె స్ నాయకుడు బివి శేఖర్, బీసీ సెల్ నాయకుడు ఎం వెంకట ముని, గో పి ఎస్సీ సెల్ నాయకులు ఈర్ల గోపి, ఓసి సెల్ నాయకుడు శెట్టిపల్లి శివ, డిస్టిక్ జనరల్ సెక్రట రీ నాగూరయ్య, మండల నాయకుడు వీర రాఘవరెడ్డి, ఏర్పాటు మండల నాయకుడు వడివేలు, మోహన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ శ్రీకాళహస్తి డాక్టర్ బతయ్య నాయుడు సమావేశం

## వైద్య విద్యార్థి మోక్షకు ఘన నివాళి


మోక్షకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** స్విమ్స్ శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కాలపాటి మోక్ష ఈనెల 4వ తేదీన ఈనెల 4వ తేదీన ఆకస్మికంగా మృతి చెందింది. సోమవారం శ్రీపద్మావతి మహిళ వైద్య కళాశాలలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభకు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్, ప్రిన్సిపాల్ ఉషాకళావత్, అధ్యాపకులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొని కాలపాటి మోక్ష చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, రెండు నిముషాలు మౌనం పాటించి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ మాట్లాడుతూ కాలపాటి మోక్ష వైద్య విద్యలు మంచి ప్రతిభ కనబరిచి అందరికీ ఆదర్శంగా నిలుస్తూ స్నేహభావంతో మెలిగెదని తెలిపారు. కెరీర్లో స్థిరపడే దశలో మరణించడం బాధాకరమని, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. అవర్ణ ఆర్ బిట్లా, కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డా.నాగరాజు, ఫార్మకాలజీ విభాగాధిపతి డా.ఉమామహేశ్వరారావు, సైక్రియాటి విభాగాధిపతి డా.గణేష్, అధ్యాపకులు, విద్యార్థినులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని కాలపాటి మోక్ష చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

## నేడే ఉగాది..

మత్స్యావతారం ధరించిన విష్ణుమూర్తి సోమకుని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని అంటారు.బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడని చెబుతారు. కాలగణనాన్ని గ్రహ, నక్షత్ర, ఋతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేశాడన్నది పెద్దల భావన.శ్రీరాముడు, విక్రమాది త్యుడు, శాలివాహనుడు రాజ్యాధికారం స్వీకరించి పట్టాభిషిక్తులైన రోజు కూడా ఉగాదే.ఉగాది టైంలోనే వసంత ఋతువు కూడా మొదలవుతుంది.కొత్త జీవితానికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకొంటారు. ఉగాది పండుగ రోజున కొత్త పనులు మొదలుపెడుతుంటారు. బంగారం, కొత్త వస్తువులు,కొత్త వాహనాలు, కొత్త ఇళ్లు లాంటివి కొంటారు. కొత్త వ్యాపారానికి కూడా శుభతరుణంగా భావిస్తారు.ఉగాది పండుగ రోజున పులిహోర, పాయసం, బొబ్బట్లు అనేవి ఫేమస్ ఫుడ్ ఐటమ్స్. కొత్తమామిడి కాయలు, వేపపువ్వు, బెల్లం, పులుపు,కారం ఇలా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పండుగ వేళ తయారు చేస్తారు.ఉగాది రోజున పంచాంగ శ్రవణం వింటే మంచిదని పెద్దలు చెబుతారు. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు, కందాయ ఫలాలు, రాశి ఫలాలు తెలియజెప్పే పంచాంగం వినటం ఆనవాయితీ.

## కొండమల్లేశ్వర స్వామికి పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** డిఆర్ అండ్ కండ్రిగ గ్రామ సమీపంలో అరుణ గిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పాలాభిషేకం వైభవంగా జరిగింది. స్వామివారికి పాలాభిషేకం అనంతరం ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు కార్యనిర్వహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు


ప్రత్యేక అలంకరణలో కొండమల్లేశ్వర స్వామి

## ఏకొల్లు పంచాయతీలో 16మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా


రాజీనామా పత్రాలను అందచేస్తున్న వలంటీర్లు

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పాలనలో ప్రధానపాత్ర పోషిస్తున్న వలంటీర్లు రాజీనామాకు సిద్ధపడ్డారు. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామపంచాయతీ వార్డు వలంటీర్లుగా విధులు నిర్వహించిన 16 గురు వాలంటీర్లు అందరూ సోమ వారం స్వచ్ఛందంగా రాజీనామా పత్రాల్ని సూపరిండెంటెంట్ రఘురామయ్యకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులుగా ఉన్న మమ్ములను ప్రజాసేవకు ప్రాధాన్యత నిస్తూ వలంటీర్లుగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని వారి మనోభావాన్ని వ్యక్తపరిచారు. ఆయన రుణం తీర్చుకోవడానికి వాలంటీర్ అనే అడ్డంకును తొలగించుకుని, ఎవరు మమ్మల్ని ప్రశ్నించే విధంగా కాకుండా స్వచ్ఛందంగా వైయస్సార్ పార్టీకి, మా నాయకుని గెలుపు కోసం పోరాటం చేస్తామనివెల్లడించారు. సూళ్లూరుపేట చెంగాలమ్మ దేవస్థానం బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో, పోటీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను మూడవసారి గెలిపించుకునేందుకు మా వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఏ కొల్లు గ్రామపంచాయతీ పరిధిలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి మనుగడ లేకుండా మేమందరం పోరాటం సాగిస్తామని శబదం చేశారు. మళ్లీ మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకొని, మా పదవుల్లో తిరిగి చేరి ప్రజాసేవ సాగిస్తామని వెల్లడించారు.

## డా.థామస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి


థామస్‌ను గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం గాజంకి పంచాయతీ గాజంకి దళితవాడలో తెలుగు తమ్ముళ్ళు ఆధ్వర్యంలో ప్రచార రథంతో మీ ఇంటికి మీ థామస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెల్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ కురపత్రాలు పంపిణీ చేసి రాబోయే ఎన్నికల్లో డాక్టర్ వి ఎం థామస్ కు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎంపీ అభ్యర్థి కూడా సైకిల్ గుర్తు పై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం యువ నాయకుడు రాజా కోరారు. ఈ.కార్యక్రమంలో వెంకటేశు, మురుగేష్, సుబ్బయ్య, మధు, గోపిశెట్టి పల్లి మురళి యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## నీ మెదడు నీకోసం వాడుకుంటే. ప్రపంచాన్ని శాసించగలవు

### స్కూల్ విద్యార్థులతో మోటివేటర్ చెన్నూరు కృష్ణా రావు,


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కృష్ణారావు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** విద్యార్థి దశ నుండే మిమ్మలని మీరు విశ్వసించేలా చేసి, మీరు ఏటువంటి ప్రలోభాలకు, ఆవేశాలకు లోనుకాకుండా అనుకున్నవి సాధించవచ్చు అని హైద్రాబాదుకు చెందిన మోటివేటిర్ చెన్నూరు కృష్ణా రావు అన్నారు. సోమ వారం పట్టణం ది స్కూల్ లో 6 నుండి 9 వ తరగతి విద్యార్థులను ఉత్తేజపరచే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ జీవితంలో అనుకున్నవి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. నిన్ను గొప్ప వారిగా చేయాలనే తపన నీ తల్లి దండ్రులకు, నీ గురువుకు మాత్రమే వుంటుందన్నారు. అన్నిటికీ ఓర్పు ముఖ్యమని, ఓటమితో వచ్చే నిరాశలోనుంచి అవకాశాలు వెతకాలి అన్నారు. మీరు అభ్యసించే భాష ఏదైనా దానిపై పట్టు సాధిస్తేనే మీకు విజయానికి దారి సులభం అవుతుంది అని తెలిపారు. అనంతరం ఆయనను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కరస్పాండెంట్ జనార్ధన్ రావు జె. పవార్, హెడ్ మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకానికి విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి నిత్యాన్నదానం శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం చిన్న కన్నలి గ్రామం వాస్తవ్యులు కిలారి శ్రీనివాసుల నాయుడు నిత్యాన్నదానంకి రూ.1,01,116 లక్షా వెయ్యి నూట పదహారు రూపాయలు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అందజేశారు. దాతలకి ధర్మకర్తల మండలి అధ్యక్షులు స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వారి కుటుంబ సభ్యులందరూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు ఆలయ అర్చకులచే వేదమంత్రాలతో ఆశీర్వాదం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అన్నదానానికి విరాళం అందిస్తున్న దాతలు

## శ్రీకాళహస్తిలో రౌడీజం లేకుండా చేస్తా

### తెలుగుదేశం అభ్యర్థి నేత బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం 9,10,12 వ వార్డులలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ,జనసేన.బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి 9,10,12 వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి, కాసరం రమేష్, కరీం, మాస్తాన్, మునంద్ర, ఫక్రుదిన్, ఊహ, వివేక్, రాకేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు,


తెలుగుదేశం పార్టీ ప్రచారంలో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి

# ముదిరాజ్ చిరకాల కలను నెరవేర్చండి

**మా సమస్యలు పరిష్కరించే వారికే మా మద్దతు ... రాజకీయ పార్టీలలో సమున్నత స్థానం కల్పించాలి**

**ముదిరాజ్ సంఘం శ్రీకాళహస్తి అధ్యక్షులు వై.వి రమణయ్య డిమాండ్**



మాట్లాడుతున్న వై.వి. రమణయ్య

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ముదిరాజ్ కులస్తుల చిరకాల కలను నెరవేర్చి, అన్ని రంగాలలో వెనుకబడిన ముదిరాజ్‌ల పట్ల అన్ని రాజకీయ పార్టీలు స్పందించి ఆదరించేందుకు చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు వైవి రమణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల మంది జనాభా కలిగి ఉండడంతోపాటు జిల్లాలో శ్రీకాళహస్తి, సత్తివేడు నియోజకవర్గం లక్షకు పైగా తమ ముదిరాజులు కులస్తులు ఉన్నారని గుర్తు చేశారు. అనాదిగా ముదిరాజులను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ వాళ్ల సంక్షేమాన్ని విస్మరించడం నిత్యం కొనసాగుతుందన్నారు. ప్రధానంగా ముదిరాజులు బీసీ డీ గ్రూపులో ఉండడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని, దీనిని బిసి ఏ గ్రూపుకి మార్చి ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో రాణించేందుకు తమకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాలలో ముదిరాజుల భవన నిర్మాణం కోసం 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని, పవిత్ర పుణ్యక్షేత్రాలు వెలసిన శ్రీకాళహస్తి, తిరుపతి నగరాలలో తమ సామాజిక వర్గానికి రెండు ఎకరాలు స్థలం కేటాయించి ముదిరాజ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి తమ చిరకాల కలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ముదిరాజులను దగా చేసిందని త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ముదిరాజు సామాజిక వర్గాన్ని గుర్తించి రాజకీయంగా నామినేడు పదవులు కల్పించి వారికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ముదిరాజ్ యువత అధ్యక్షులు ఆకుల గురుమూర్తి మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ముఖ్యంగా విద్యారంగంలో నైపుణ్యత ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదిగే ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ కుల నేతలు వెంకటేశ్వర్లు గురుమూర్తి, గోవింద స్వామి పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి

**నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్**



ప్రచారంలో పాల్గొన్న టీడీపీ అభ్యర్థి డా.థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆర్థికంగా అధోగతి పాలైన రాష్ట్రం నిలదొక్కుకొని అభివృద్ధి ప్రజా సంక్షేమం జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ కోరారు. మండలంలోని కత్తెరపల్లి పంచాయతీ గ్రామాల్లో ఆయన ఇంటింటికి బాబు భవిష్యత్ గారికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఆరు గ్యారెంటీ ల పథకాలతో సామాజికంగా వ్యక్తిగతంగా ప్రజలు ఎదుగుతారన్నారు ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందన్నారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగుదేశం పార్టీ అమలు చేసే పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు ప్రతి గ్రామంలోనూ ఆయనకు ఘన స్వాగతం లభించింది మహిళలు ఎదురెళ్లి హారతులు పట్టారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే....అభివృద్ధి చేసి
# వాచ్ మెన్ గా పని చేస్తా...

**పలమనేరు ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్**



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** నన్ను గెలిపించండి నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేసి వాచ్మెన్ గా పనిచేస్తానని పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్ అన్నారు. చిత్తూరు జిల్లాపలమనేరు నియోజకవర్గం పలమనేరు పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక అభిషేక కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకర్ పలమనేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క దేవాలయాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు, అధికార, ప్రతిపక్షాల్లాగా పది శాతం, పదహైదు శాతం ఫలితం ఆశించకుండా నియోజక వ ర్గాన్ని అభివృద్ధి చేసి ఒక వాచ్మెన్ లాగా పని చేస్తాన న్నారు.

## ప్రచార రథం రెడీ..
# జెండా ఊపిన తెలుగు తమ్ముళ్లు

పెళ్ళకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వట్టికుండల శేఖర్ నాయుడు తన సొంత నిధులతో ప్రచారథం తెలుగుదేశం పార్టీకి కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయం నందు నూతన ప్రచార రథం ను మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. నాయకులు బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, రాధా నాయుడు, ఎంపల్లి వెంకటేశ్వర్లు, కె.వి నాయుడు, సిద్ధలయ్య నాయుడు, మురళి నాయుడు, తాళ యుగంధర్ గౌడ్, నెలవల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# విద్యార్థి దశ నుంచే ఉన్నత అశయాలను కలిగి ఉండాలి

**విజయం విద్యా సంస్థలు డైరెక్టర్ శైలజామూర్తి**



విద్యార్థినికి బహుమతిని అందచేస్తున్న దృశ్యం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఉన్నత అసాయలు కలిగి ఉండాలని విజయం విద్యా సంస్థలు డైరెక్టర్ శైలజామూర్తి తెలిపారు. సోమవారం నగరం లోని స్థానిక సుందరరాజపురం నందు గల విజయం సిజియ పాఠశాలలో యూ కే జి విద్యార్థుల స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్ శైలజా మూర్తి ద్వీపం వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విజయం కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థు లకు పట్టాలు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థు ల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ని మొక్కల వంటి వారని వారి ఎదుగుజలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. శైలజా మూర్తి ప్రసంగిస్తూ పిల్లలు విద్యార్థి స్థాయి నుంచే ఉన్నత విలువలు కలిగి, విద్యార్జన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విజయం కళాశాల ప్రిన్సిపాల్ జియోరక్తం నాయుడు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యాక్రమాన్ని జయప్రదం చేశారు.

# అభివృద్ధికే జై కొట్టిన పద్మవల్లిపురం గ్రామ ప్రజలు

**టిడిపిని వీడిన 30 కుటుంబాలు.. వైఎస్ఆర్సీపీలో చేరిక**

**కండువాలు కప్పి స్వాగతించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



పార్టీలోకి ఆహ్వానిస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలం గంగిరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని పద్మవల్లి పురం గ్రామ ప్రజలు అభివృద్ధి పనులకు జై కొట్టారు. 90 శాతం ప్రజలు వైఎస్సార్సీపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరారు. పార్టీ కండువాలు కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని సాదరంగా స్వాగతించారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మా గ్రామం పద్మవల్లిపురంను అభివృద్ధికి కృషి చేశారని వైఎస్ఆర్సీపీలో చేరిన వారు అన్నారు. పద్మవల్లిపురం నుంచి రూ. 70 లక్షలతో పెమ్మిరెడ్డి ఇళ్ళ వరకు 1.5 కిలోమీటర్ల మేర తారు రోడ్డు, కల్వర్టు లు నిర్మించారని గుర్తు చేశారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, శుద్ధ నీరు కోసం రూ.8 లక్షలతో వాటర్ ప్లాంట్ , రూ.1 లక్షతో రచ్చబండ నిర్మాణం చేశారని తెలియజేశారు. ఇవి కా కుండా సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట ఆర్థిక భరోసా కల్పించారని వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకృతి వైపరీత్యాల్లో, కరోనా సమయంలో దేవుడిలా ప్రజలకు అండగా నిలిచారు. ప్రజల కోసం పరితపించే ప్రభుత్వాలను, పాలకులను కోరుకుంటారని వెల్లడించారు.

రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటుతో సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అవుతారు.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తరహాలో సేవా గుణం కలిగిన వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తప్పక ఎమ్మెల్యే అవుతారని స్పష్టం చేశారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీలో చేరిన వారిలో. .కువైట్ సుబ్బయ్య, గంటాల రఘు, ఆంజనేయులు, దేవేంద్రయ్య, ఈశ్వరయ్య, కిరణ్, వెంకటాద్రి, కోదండ, నా గరాజు, జానీ, వెంకటసుబ్బయ్య, విజ్జయ్య, భాను, వెం కట ముని, బాలయ్య, ఉదయ్ కుమార్, భూపాల్ యా దవ్, మురళి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, సర్పంచ్ భారతి, లక్ష్మీపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం డిగ్రీ కళాశాలలో
# ఘనంగా ఉగాది సంబరాలు



ఉగాది సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో సోమవారం ఉగాది ఉత్సవాలును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి.సీ.ఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి నాగరాజ్ విచ్చేసి విద్యార్థులందరికి శుభాసిస్సులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పూజ కార్యక్రమం, పంచాంగ శ్రవణం చేసి షడ్రుచుల ఉగాది పచ్చడి అందరికి పంచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు,ఉట్టి కొట్టడం, మ్యూజికల్ చేర్స్, టగ్ ఆఫ్ వార్ మొదలైన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులతో బహుమతులు అందజేశారు. కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్ మాట్లడుతూ ఈ తెలుగు నూతన సంవత్సరం అందరి జీవితంలో ఆనందోత్సహాలను నింపాలని తెలిపారు. ఈ సందర్భంగా అందరూ సాంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి, అద్యాపకులు మరియు విద్యార్థిన విద్యార్థులు పాల్గొన్నారు

## నేడే వేణుగోపాల స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్‌లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో తెలుగు సంవత్సరాది సందర్భంగా ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణం, ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# నగరి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిన మంత్రి రోజా

- టీటీడీ ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో భారీగా కమిషన్లు పుచ్చుకున్న మంత్రి రోజా
- నియోజకవర్గంలోని సహజ సంపదను దోపిడీ చేసేశారు
- నగరిలో టిడిపి జెండాను ఎగురవేస్తాం - సమన్వయ కమిటీ సమావేశంలో గాలి భానుప్రకాష్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దోపిడీ చేస్తూ అరాచకాలను సృష్టిస్తుంటే నగరి నియోజకవర్గంలో మంత్రి రోజా నగరి పేరును భ్రష్టు పట్టిస్తోందని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాలి బాల ప్రకాష్ ఆరోపించారు సోమవారం నగరి బైపాస్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి ప్రసంగించారు. మంత్రి రోజా వడమల పేట మండలం పరిసరాల్లో టీటీడీ ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో భారీగా కమిషన్ పుచ్చుకొని రైతులను మోసం చేశారన్నారు అంతేకాకుండా నియోజకవర్గంలోని సహజ సంపద అయినటువంటి గుట్టలను ఇసుకను దోచుకుని కోట్లు గడించారన్నారు రానున్న ఎన్నికల్లో ఉమ్మడిగా తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని వారు చేసిన అన్యాయాలు అక్రమాలను తేలుస్తామని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తన కుడి భుజం వంటి వారిని వారందరూ తన కుటుంబ సభ్యుల వలె భావిస్తున్నానన్నారు ప్రస్తుతం ఎన్నికల నియోజకవర్గంలోని ఏ పల్లెకు వెళ్లిన రోజా చేసిన అన్యాయాలు అక్రమాలను ప్రజలు తమకు వెలుబుస్తున్నారని వీటిపై కూడా రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో రోజా కారణంగా ప్రజలకు కనీస అవసరాలు కూడా తీరలేని పరిస్థితి నెలకొందని ముద్దుకృష్ణమనాయుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పార్టీలకతీతంగా తమ కార్యకర్తలు నాయకులు పనిచేశారన్నారు. తమ ప్రభుత్వం రాగానే వైసిపి నాయకులు చేసిన ఆకృత్యాలను అన్యాయాలను గుర్తుపెట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. తమ నాయకులకు పై పెట్టిన తప్పుడు కేసులు దగ్గరలోనే ఉన్నాయని అన్యాయంగా కేసులు సైతం వదిలిపెట్టే ప్రసక్తే



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న గాలి భాను ప్రకాష్

లేదని హెచ్చరించారు. రానున్న ఈ 30 రోజులు ఉమ్మడి నాయకులు కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో పనిచేసి టిడిపిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. నాయకులు కార్యకర్తలకు ఆత్మవిశ్వాసం ఉండాలే తప్ప అతివిశ్వాసం దెబ్బతీస్తుందని దీని గుర్తించుకొని ముందుకెళ్లాలని ఆయన వారికి తెలియజేశారు. ఎన్నికల్లో రోజా ఓటమి భయంతో ఇంట్లో కూర్చొని మూడు రోజులు ఏడుస్తూ ఏడు రోజుల పూజలు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. నగరిలో రెడ్డివారి సంగారెడ్డి హయాంలో వంద పడకల ఆసుపత్రి వస్తే మంత్రి రోజా దానికి సున్నం కొట్టి తానే చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇక్కడున్న నాయకులను కార్యకర్తలను చూసి తమ అధినేత చంద్రబాబు నాయుడు ధైర్యంగా తన పేరును ప్రకటించి తనకు భరోసాలు కల్పించాలని ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు సమష్టిగా కృషిచేసి నగరాలు టిడిపి జెండాను ఎవరు వేయడానికి సిద్ధంగా ఉండాలనితెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్త, జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలో తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు : తిరుపతి కలెక్టర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం పనులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం వీడియో సమావేశం నిర్వహించి సమీక్ష నిర్వహించగా తిరుపతి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, తిరుపతి మునిసిపల్ కమిషనర్ అదితి సింగ్, సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, ఉపాధి హామీ పనులు లక్ష్యం మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగు నీటి సరఫరా ఇబ్బందులపై తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని వాటికి కమాండ్ కంట్రోల్ రూం 0877-2256766కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్, పిడి డ్వామా శ్రీనివాస ప్రసాద్, ఏపీఎస్పీడీసీల్ ఎస్ఈ కృష్ణారెడ్డి, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిధున్**





**సోమల, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర క్రోధ నామ సంవత్సర ఉగాధి పండుగను ప్రజలందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికీ సంపద, ఆనందం, ఆరోగ్యం ఇవ్వాలని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్‌రెడ్డి లు ఆకాంక్షించారు. సోమవారం వారిద్దరు వేరువేరు ప్రకటనలలో ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు వైస్సార్‌సీపీ క్యాంపెనర్లుగా ప్రచారంలోకి రావాలని కోరారు.



# మామిడి, టెంకాయ చెట్లు నరికివేత

**- దుండగులపై చర్యలు తీసుకోండి - బాధిత రైతుల ఆవేదన**

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని 172 మొగిలి వెంకటగిరి రెవెన్యూ పరిధిలో తగ్గువారిపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, లోకేశ్వర రైతులు సాగు చేసుకుంటున్న పొలంలో ఉన్న 100 మామిడి చెట్లు, 40 కొబ్బరి చెట్లను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా దౌర్జన్యంగా నరికి వేసిన్నారని రైతులు తెలిపారు. ఈ సంఘటన వలన రైతులకు సుమారు 3 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు.తోట రక్షణ కోసం చుట్టుపక్కల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నప్పటికీ వాటిని ముందుగా ధ్వంసం చేసి కాల్చి వేయడం జరిగిందని తెలిపారు. మాకు మా పొలం పక్కన ఉన్న కొంతమందిపై అనుమానంగా ఉందని వారు తెలిపారు. పోలీసులకు కూడా పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్సై తన సిబ్బందితో పొలాన్ని పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. ఇంతగా నష్టం చేసిన వారిపై పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోని మాకు తగు న్యాయం చేయాలని వారు తెలిపారు.లేనిపక్షంలో రైతు సంఘ నాయకులతో కలిసి ఆందోళన చేస్తామని వారు తెలిపారు.



# శ్రీసిటీని సందర్శించిన ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈఓ

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈఓ ఆదర్శ్ రాజేంద్రన్ సోమవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శ్రీసిటీ పారిశ్రామిక అనుకూల వాతావరణం, మౌళిక వసతులను ప్రశంసించిన ఆదర్శ్ రాజేంద్రన్, దేశంలోని ఇతర పారిశ్రామికవాడలకు ఇది ఒక ఉత్తమ మోడల్‌గా నిలుస్తుందని చెప్పారు. శ్రీసిటీ అధికారులతో చర్చల్లో పాల్గొన్న ఆయన, ఇక్కడ ఇంజినీరింగ్, ఏసీ తయారీ, ఇతర రంగాలకు చెందిన 40 దాకా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో కొన్ని భారీ పరిశ్రమలకు అనుబంధ, సరఫరా గొలుసు కంపెనీలుగా వున్నాయని గ్రహించారు. శ్రీసిటీ, పరిసర ప్రాంతాలలోని భారీ పరిశ్రమలకు సేవలందించే విధంగా మరిన్ని చిన్న, మధ్యతరహా అనుబంధ కంపెనీలు నెలకొల్పేలా ఈ ప్రాంతంలో ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రతిపాదించారు. అలాగే శ్రీసిటీలోని రెడీ బిల్ట్ ఫ్యాక్టరీలు, లీజు విధానాల గురించిన వివరాలు తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా ఆదర్శ్




రాజేంద్రన్ శ్రీసిటీ సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను, పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. మాండెలెజ్, ఎంఎస్సార్ గార్మెంట్స్,అడెలా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆదర్శ్ రాజేంద్రన్ కు ఇది మొట్టమొదటి శ్రీసిటీ పర్యటన. ఈ పర్యటనలో పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు రామమూర్తి కూడా పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో రాష్ట్రం అస్త వ్యస్తం

**- ఎన్డీఏ కూటమి అభ్యర్థి గురజాల జగన్‌మోహన్**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అస్తవ్యస్తమైందని అభివృద్ధి శూన్యం కావడంతో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని టీడీపీ జన సేన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 22, 26,43,44 డివిజన్ల పరిధిలోని తెనేబండ, శ్రీనివాసపురం, గంగాకాలని, రాజీవ్ నగర్ కాలనీ, వీరభద్ర కాలనీ, మార్కెట్ చౌక్, బజారు విధి, చావడి వీది, రాములగుడి వీది, బ్రాహ్మణ వీది, రంగాచారి వీది, అంబేడ్కర్ నగర్, కట్టెల దొడ్డి, బాలాజీ కాలనీలలో టిడిపి, జనసేన, బీజేపీ నేతలు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించి మే 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను ముద్రించి గెలిపించాలని కోరారు.వార్డు లోని వివిధ ప్రాంతాల్లో ప్రజాగళం - ఇంటింట ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ వెళ్లి తెలియజేసిన చిత్తూరు నియోజకవర్గం


ఓట్లను అభ్యర్థిస్తున్న గురజాల జగన్మోహన్

టీడీపీ జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ , మే 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుమళ్ళ ప్రసాదరావుని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఏ ఎస్ మనోహర్ భారీ సంఖ్యలో తెలుగుదేశం జనసేన- బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** వలంటీర్లు ఎన్నికల్లో పాల్గొనకుడాదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి 1,2 గ్రామ సచివాలయాలకు చెందిన 36 మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. వాలంటీర్లు ఎన్ని కల్లో పాల్గొనకుడాదని ఈసి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన్ సంగతి తెలి సిందే. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీకి మద్దతుగా నిల వాలని 36మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తమ రాజీనామా లేఖలను స్థానిక ఎంపిడిఓకు అందజేశారు.



# ప్రాణం మీదకు తెచ్చిన ఈత సరదా



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** సెలవుల్లో స్నేహితులంతా సరదాగా ఈతాడాలనే సరదా పోయే ఒకరి ప్రాణం మెదడు తెచ్చింది. నాయుడుపేట పట్టణంలోని వీడి కాలనీ వద్ద ఉన్న స్వర్ణముఖి నదిలో సోమవారం స్నేహితులంతా ఈతకు వెళ్లారు. వీరిలో లోతు వానిగుంటకు చెందిన అఖిల్ అనే యువకుడు నీటిలో గల్లంతైనట్లు సమాచారం. గల్లంతైన అఖిల్ అనే విద్యార్థి విద్యానగర్లోని ఓ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్నట్టు తెలుస్తుంది. పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు కొంతమంది యువకుల బృందం నదిలోకి దిగి గల్లంతైన యువకుడు అఖిల్ కోసం వెతుకుతున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి సారధ్యంలో సంఘటనస్థలికు చేరుకున్న పోలీసులు స్థానికుల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. నిన్న తహాసిల్దారు వారి కార్యాలయం వద్ద పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందడం నేడు పాలిటెక్నిక్ చదివే విద్యార్థి నీటిలో దిగి గల్లంతవ్వడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సెలవులలో పిల్లల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని వారిని అనుక్షణం గమనిస్తూ సమాజానికి మంచి చేసే జ్ఞాపకాల పట్ల వారిని ప్రోత్సాహించాలని కోరారు.

# పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** ప్రగతి సేవా సంస్థలి ఆధ్వర్యంలో పవిత్ర "రంజాన్ పండుగ" పుష్కరించుకొని కీర్తిశేషులు పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి ఆర్థిక సహకారంతో మాల వ్యానగర్ సచివాలయం ఆవరణంలో నిరుపేదలైన 15 ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగ సందర్భంగా 18 రకాల పలసరుకులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ చంద్రశేఖర్ ,ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కరిముల్లా, రాము, కుమార్ నాయుడు, పోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తగుంటలోని టిఎంఆర్ ప్రిన్సిపాల్ రహం తుల్లా స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న విద్యార్థి నివా స్‌కు 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. 20 సంవత్సరాలుగా దాతల ద్వారా నగదును సేకరిం చి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సోమవారం దాత త్రిషరెడ్డి సహకారంతో విద్యార్థి నివాస్‌కు 5వేల రూపాయల నగదును అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు, అనాధలు, వృద్ధుల సేవా కార్యక్రమాల నిర్వహణకు మరింత మంది దాతలు సహాయ, సహకారాలు అందించాలని రహంతుల్లా కోరారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్ మేనేజర్ ఆశా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అవగాహన

**కోట, మేజర్‌న్యూస్:** ఎన్నికల నియమావళిని ప్రజలందరూ తెలుసుకోవాలని ముఖ్యంగా రాజకీయ పార్టీల నాయకులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై నాగబాబు తెలిపారు. సోమవారం పోలీ సులు, గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కోడ్ ఉల్లంఘించే వారిపై చట్టపరంగా తీసుకునే చర్యలను వివరించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలన్నారు. గొడవలకు పాల్పడే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ర్యాలీలు, మైకు, వీధి మీటింగులు, స్టేజీలు ఏర్పాటు చేయడం, ఇంటింట ప్రచారాలుకు అనుమతులు తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసులు, సచివాలయ మహిళాపోలీసులు పాల్గొన్నారు.



# ఓటు వేసి ఆదరించండి.. అభివృద్ధి చేసిచూపిస్తా

## - టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** రాబోవు సాధారణ ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనను ఓటు వేసి గెలిపించాలని నెలవల విజయశ్రీ కోరారు. గత ఐదు సంవత్సరాలుగా అరాచక పాలనతో ఆంధ్ర రాష్ట్రం మొత్తం అదోగతి పాలు అయిందని, విజనరీ నాయకుడైన నారా చంద్రబాబు నాయుడును గెలిపించడం ద్వారా ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ కోరారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు నగర్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో నెలవల విజయ్ శ్రీ ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరును కలుసుకొని మద్దతును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల విజయవంతంగా నిర్వహించిన ప్రజాగళం సభలో మన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నట్టు నాయుడుపేట ప్రాంతంలో ఐటి పార్క్ ను అభివృద్ధిపరిచి ఐటీ కంపెనీలను తీసుకువస్తానని హామీ ఇవ్వడం పట్ల నెలవల విజయశ్రీ ఆనందాన్ని వ్యక్తపరిచారు. నిరుద్యోగంతో అల్లాడుతున్న యువతను అభివృద్ధి బాట పట్టించడానికి సమర్థుడైన చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బల బలపరచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాయుడుపేట పట్టణంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేక పోయారని విమర్శించారు.



ఈ ప్రచార కార్యక్రమంలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచిన 786 రఫీ మాట్లాడుతూ అరాచక పనులు తప్ప అభివృద్ధి పనులు చేయలేని కిలివేటి సంజీవయ్యను చిత్తుచిత్తుగా ఓడిం చాలని కోరారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్య కర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సులూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి, జనసేన పార్టీ నాయకుడు ఉయ్యాల ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు 786 రఫీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసల చిన పెంచలయ్య, ఎస్సీ సెల్ నాయకులు పసల గంగా ప్రసాద్ మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్ల కాంగ్రెస్ పార్టీకి స్వస్తి... అభి ఆధ్వర్యంలో లతా రెడ్డి వైకాపా తీర్థం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** అమ్మ ఆనందమ్మ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పార్టీలో క్రియాశీలక పాత్ర, 30 ఏళ్ల అనుభవం. అటుపిమ్మట కాంగ్రెస్ పార్టీలో జిల్లా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన పదేళ్ల అనుభవం ఉన్న సింగాలగుంటకు 38వ వార్డుకు చెందిన లతా రెడ్డి సోమవారం తిరుపతి నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ రెడ్డి సమక్షంలో లతా రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం జగన్ ఏపీ అభివృద్ధికి చేసిన కృషి నవరత్నాలు సంక్షేమ పథకాలు ఆమెను వైయస్సార్సీపీ పార్టీ వైపు మొగ్గు చూపినట్లు మీడియాకు వివరించారు. మొదటినుంచి తన అమ్మ ఆనందమ్మ రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజాసేవకే అంకితం అయ్యారని అదే బాటలో తాను నడుస్తున్నానని చెప్పారు. తన జీవితం కూడా ప్రజాసేవకే అంకితం చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి తిరుపతి నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో నంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారని అంతేకాకుండా భవిష్యత్తులో ఆయన హయాంలో తిరుపతి ఓ పెద్ద సిటీ కానుందని గుర్తు చేశారు. ఆయన తిరుపతి ఎమ్మెల్యేగా గెలుపొందాలని దీనిలో భాగంగా తనతో పాటు 38వ వార్డుకు చెందిన మహిళలు యువత ప్రజలను వైయస్సార్సీపి పార్టీలోకి చేర్పించినట్లు పేర్కొన్నారు. అభినయ రెడ్డి స్వగృహంలో వీరంతా వైయస్సార్సీపి కండువాను కప్పుకొని రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి అభినయ్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. అభినయ రెడ్డి అందరిని ఆహ్వానించి పార్టీ కండువాను కప్పి తన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డుకు చెందిన దాదాపు 500 మంది ప్రజలు యువతి యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పలమనేరు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బివిఎం శివశంకర్ దంపతుల ఆధ్వర్యంలో అభిషేకంతో పాటు పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలో మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులకుప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను నల్లగుట్లపల్లె రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి బివిఎం శివశంకర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. పలమనేరుకు అభివృద్ధి ఏమిటో చూపిస్తానన్నారు. అందువలన ప్రజలందరూ ఆశీర్వదించి బి.వి.ఎం శివశంకర్ కు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా పెద్దపంజాణి మండలంలో కూడా దేవాలయాల అభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. అనంతరంశివాలయం అభివృద్ధికి తాను గెలుపొందిన తర్వాత అభివృద్ధి ఏమిటో చూపిస్తానన్నారు. అదేవిధంగాకొంతమంది అక్రమార్కులుమట్టి ఇసుకను తరలిస్తున్నారు. అలాంటి వారికితగిన విధంగా చర్యలు చేపడతానన్నారు. అనంతరం తాను ఒక కాపలాదారుడుగా ఉండి తాను ఒక విజిల్ లాటి పట్టుకొని కాపలాదారునిగా ఉంటానన్నారు. ఎందుకంటేఎన్నో ఏళ్లగాపలమనేరుపట్టణం అభివృద్ధికినోచుకోలేదన్నారు. అందువలనప్రజలందరూ నన్ను ఆశీర్వదించి ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.





## మహాభారత యజ్ఞంలో

# అర్జున తపస్మాన్ వేడుకలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలో సంక్రాంతి పల్లి పంచాయితీ పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల దేవస్థానంలో సోమవారం అర్జున తపస్మాన్ వేడుకలు ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలకు ఉభయ దారులుగా బెరుపల్లి గ్రామానికి చెందిన వి రమేష్ అమ్మ, వి బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ పూతలపట్టు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడువి జైచంద్రన్( రైస్ మిల్) వ్యవహరించారు అర్జున పాత్రధారి పద్యాలు పాటలతో అలరిస్తూ తపస్మాను అధిరోహించడం జరిగినది పెళ్లి కాని వారు పెళ్లి అయి పిల్లలేని వారు తడి బట్టలతో తపస్మాను చుట్టూ ప్రదర్శనలు చేసి వరము కోరుతున్నారు ఈ కార్యక్రమానికి సంక్రాంతి పల్లి, మిట్టపల్లి, పేరుపల్లి, గుండ్ల కట్టమంచి, నల్ల సిద్దనపల్లి, నూనె గుండ్లపల్లి, గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, వచ్చిన భక్తులకి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాల్వాయిపాడు గ్రామం నందు తాపే షో రూమ్ వెనక భాగమున ఉన్న సర్వే నంబర్ 74/3 లో 11 సెంట్లు,74/22 లో 05 సెంట్లు,74/21 లో 05 సెంట్లు మొత్తం 19 సెంట్ల సీలింగ్ ల్యాండ్ ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్టర్‌లు ఎలాంటి అనుమతు లేకుండా ఇటీవల ఆక్రమించుకొని ప్రభుత్వ భూమిలో రోడ్డును ఏర్పాటు చేశారు. ఈ విషయంపై అదే గ్రామానికి చెందిన ప్రజలు కలెక్టర్ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక తహశీల్దార్ కెవిఆర్‌వి ప్రసాద్‌రావు ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులను సంతోషి బాయ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడితే వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని వారు తెలిపారు. వారి వెంట గ్రామ రెవెన్యూ అధికారి కళ్యాణి, గ్రామ సర్వేయర్ శ్రీను తదితరులు ఉన్నారు.

## జనసేన యువత అధ్యక్షుడిగా యశ్వంత్ రాయల్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** జనసేన యువత అధ్యక్షుడిగా యశ్వంత్‌ను సోమవారం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో చిత్తూరు జిల్లా ఉమ్మడి అధ్యక్షులు డాక్టర్ హరి ప్రసాద్, చిత్తూరు జిల్లా కార్యదర్శిపూల చైతన్య, దిలీప్,పి.ఓ.సి పలమనేరు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు హరీష్ రాయల్ ఆధ్వర్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలు తెలియజేశారు.

## మీ ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చా గెలిపించాలి-కృపా లక్ష్మి


ప్రచారం నిర్వహిస్తున్న గంగాధర నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చానని తనను గెలిపించాలని గంగాధర నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని కొమరగుంట, ఇనాం కొత్తూరు, వెదురు కుప్పం పంచాయతీల్లోని గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృపా లక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని, తిరిగి మరింత సంక్షేమ ఫలాలు అందాలంటే తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. అందులో భాగంగా జీడి నెల్లూరులో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షేక్ సలీమ్ ఆధ్వర్యంలో 150 మంది వైసీపీలో చేరిక



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని 29,30 వార్డులలో షేక్ సలీం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుండి వైకాపాలోకి 150మంది చేరారు వారికి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ వై.యస్.ఆర్.కాంగ్రెస్ గూడూరు నియోజకవర్గ జేసియస్. ఇంఛార్జ్ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీ నర్ రాఘవరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణరెడ్డి, చింతం రెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పూర్ణచంద్ర, జలీల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సానుకూల దృక్పథంతో మెలగాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మంచి పుస్తకాలు చదివి సానుకూల దృక్పథంతో ఉండాలని కమ్మనపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఏపీ మోడల్ పాఠశాలలో ప్రిన్సిపల్స్ విద్యార్థులకు సూచించారు. సోమవారం కమ్మనపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఏపీ మోడల్ పాఠశాలల ప్రిన్సిపల్స్ అధ్యక్షతన జిల్లా అధికారులు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. బేటి బచావో బేటి పడావో అంటూ బాల బాలికలు చేతులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వ్యక్తిగత శుభ్రత నిర్వహణ మరియు మంచి, చెడు స్పర్శ గురించి తెలుపుతూ విద్యార్థులు మంచి పుస్తకాలు చదివి సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. ధ్యానం, వ్యాయామం, ఆటలు, సంగీతం లాంటివి సాధన చేయాలన్నారు. కౌమార దశలో కలిగే మార్పులు గురించి, బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ వలన శారీరక మానసిక ఎదుగుదల ఉండదు కావున మాతా శిశు మరణాలు సంభవిస్తాయని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, ఆర్ బి ఎస్ కే జిల్లా నోడల్ అధికారి గుణశేఖర్, జిల్లా ఆరోగ్య విద్య విస్తరణ అధికారి జయరాముడు, పాఠశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ బదిలీలకై ఎస్పీ జాషువా విడుదల చేసిన డీవోను రద్దు చేయాలి

### - కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిన టిడిపి నాయకులు


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** గతంలో చిత్తూరు జిల్లా ఎస్పీగా పనిచేసి బదిలీ పై వెళ్లిన ఎస్పీ జాషువా కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్‌ను బదిలీ చేయాలని విడుదల చేసిన డీవోలను తక్షణం రద్దు చేయాలని చిత్తూరు టీడీపీ నాయకులు భారత ఎన్నికల సంఘానికి లేఖ ద్వారా రాశారు. ఈసందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎస్పీ హయాంలో విడుదలైన డివోలను నిలుపుదల చేయాలని. నిబంధనలను ఉల్లంఘించి, కనీసం కౌన్సిలింగ్ నిర్వహించకుండా 150 కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్‌ను చిత్తూరు సబ్ డివిజన్లోనే బదిలీ చేయటం పలు అనుమానాలకు తావిస్తున్నన్నారు. కేవలం రాజకీయ నాయకుల్ని సంతృప్తి పరచడానికి కానిస్టేబుల్స్ హెడ్ కానిస్టేబుల్స్ జీవితాలతో చెలగాట మాడుకున్నారన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్‌కి టీడీపీ నాయకులు లేఖలు రాశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, పాల్గొన్నారు.

## జ్ఞాన పరంపర సదస్సుకు వీసీ హాజరు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఒడిస్సా కోరాపుట్లో జరుగుతున్న అంతర్జాతీయ భారతీయ జ్ఞాన పరంపర సదస్సుకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి హాజరై అక్కడ భారతీయ జ్ఞాన పరంపర అనే అంశంపై ప్రసంగించారు. భారతీయ జ్ఞాన పరంపరకు మూలము సంస్కృత భాషని, సంస్కృత భాషలో ఋషులు కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే మన సమాజానికి అవసరమైన వైజ్ఞానికతను, టెక్నాలజీని కూడా ఆ గ్రంథాల్లో రచించి, వివరించడం జరిగిందన్నారు. ప్రత్యేకించి సంస్కృత భాషలో వైజ్ఞానికతకు, ఆరోగ్యానికి సంబంధించి ఎన్నో గ్రంథాలు ప్రస్తుతం ఉపలబ్దమవుతున్నాయని వివరించారు. అందులో ముఖ్యంగా కృషి విజ్ఞానానికి, భూవిజ్ఞానానికి, సముద్ర విజ్ఞానానికి సంబంధించి పురాణాల్లో వర్ణించడం జరిగిందన్నారు. ఆయుర్వేద శాస్త్రము, యోగశాస్త్రం ఆరోగ్యానికి సంబంధించిన, ఆర్యభట్టీయం, బృహత్ సహింతా మొదలైన గ్రంథాలు ఖగోళ శాస్త్రానికి సంబంధించిన గ్రంథాలు అని వివరించారు. అందువల్ల ప్రస్తుత కాలంలో అందరూ కూడా భారతీయ జ్ఞాన పరంపర ఏదైతే ఉందో దాన్ని తెలుసుకొని, అందులో ఉన్న జ్ఞానాన్ని సంపాదించి ముందుకు సాగాలని తెలియజేశారు.

## డంపింగ్ యార్డులో ఆరని మంటలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 47వ డివిజన్‌కు చెందిన హౌసింగ్ కాలనీ నందు గల కార్పొరేషన్ డంపింగ్ యార్డులో సోమవారం మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న స్థానికులు నివాసాలను వదిలి పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఇతర తెలుగుదేశం నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నగరపాలక సంస్థ కమిషనర్ అరుణను సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు అతి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును నివాస ప్రాంతాల కాకుండా సుదూర ప్రదేశంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, మధు కుమార్ యాదవ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నెల్లిపూడిలో టీడీపీ అభ్యర్థి రోడ్డు షో



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామంలో సోమవారం జరిగిన టీడీపీ శంఖరావం కార్యక్రమంలో గూడూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. గ్రా మంలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు తో కలిసి సునీల్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు, నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను మహిళలకు వివరించమని మమ్మల్ని ఇక్కడికి పంపడం జరిగిందన్నారు. వచ్చే నెల 13వ తేదిన జరిగే ఎన్నిక ల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గిలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు బత్తిన ప్రమీల, తిరుమూరు శ్రీనివాసులు, దువ్వూరు మధు రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి, కోటంరెడ్డి జానకి రామిరెడ్డి, ఎంబేటి పోలయ్య,కుంచం దయాకర్,అన్నమేటి చంద్రయ్య, రాజగోపాల్ రెడ్డి, బీజేపీ అధ్యక్షులు కాలా వల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలోని స్థానిక తపోవనం సమీపం నందు గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఐఎన్‌టిఎస్ఓ లో విజయం సాధించిన లెవెల్ టులో ప్రతిభ చూపిన విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలను, మెరిట్ సర్టిఫికెట్లను పద్మావతి మహిళా యూనివర్శిటీ ప్రొఫెసర్ డా బి.కిషోర్ పద్మావతి చేతులు మీదుగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజియం సురేష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ ఈ 2023-2024 విద్యా సంవత్సరమునకు గాను, శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టాలెంట్ పరీక్షలలో చిత్తూరు ఫస్ట్ బ్రాంచి లో 281 మంది ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని తెలియజేశారు. మొదటి విజేత 7వ తరగతి చదువుతున్ని హిమాన్లు కు ల్యాబ్ టాప్ గోల్డేమెడతను, ప్రశంసాపత్రాన్ని అందించి అభినందించారు. రెండవ విజేత 3వ తరగతి చదువుతున్న కే జే కుష్మిత కు శ్రీ చైతన్య టోన్నా పాఠశాల రోజనల్ ఇన్ చార్జ్ చక్రధర్ గోత్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లుతో మెమొంటో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పెన్నీ పాఠశాల సాగరిక మాట్లాడుతూ స్పెషల్ ప్రైజ్ లు 02, కల్టివేషన్ ప్రైజలు 25, గోల్డ్ మెడల్స్ 87, మెరిట్ సర్టిఫికేట్లు 194 వచ్చాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో పాఠశాల అకడమికే జైన్ ఇచ్చేంత్, బ్యాచ్ ఇన్‌చార్జ్ సంజీవి, ప్రైమరీ ఇన్‌చార్జ్ దివ్య, ఏఓ రమేష్, ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు.






# నేడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేదీన శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరుగనుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఉదయం 3 గంటలకు సుప్రభాతం, నిర్వహించి అనంతరం శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, విష్వక్సేనులవారికి విశేష సమర్పణ చేస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. అనంతరం శ్రీవారి మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థా నాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 9వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన అష్టదళ పాదపద్మారాధన, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవంలను టీటీడీ రద్దు చేసింది.

## వరదరాజుల స్వామికి పట్టు వస్త్రాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామికి శ్రీ జై సుబ్రహ్మణ్యం స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కరించుకుని వస్త్రాలు సమర్పించారు. ఉగాది పర్వదినాన స్వామికి, అర్చకులకు సిబ్బందికి వస్త్రాలు సమర్పించే సంప్రదాయం హర్షణీయం అని దేవస్థానం అన్నారు. శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి కి అత్యంత భక్తితత్వంతో శ్రీక్రోధినామ నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జై సుబ్రహ్మణ్య స్వామి ట్రస్ట్ నూతన వస్త్రాలు సమర్పించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో ట్రస్ట్ సభ్యులు నూతన వస్త్రాలను స్వామి వారికి సమర్పించుకున్నారు. అలాగే ఆలయ అర్చకులకు, సిబ్బందికి నూతన వస్త్రాలను దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ద్వారా అందజేశారు. నూతన వస్త్రాలను ఉత్సవ మూర్తుల అలంకరించి విశేష పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో జై సుబ్రహ్మణ్యం స్వామి ట్రస్ట్ సభ్యులు, దేవస్థాన అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని రానున్న బుధవారం లోపు బిఎల్వోలు వారి పరిధిలో మరొక మారు పర్యటించి చర్యలు చేపట్టాలని, సంబంధిత మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు పర్యవేక్షించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమ వారం మధ్యాహ్నం స్థానిక కచపి ఆడిటోరియం నందు ఉదయం నుండి ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైవలేన్స్ టీమ్‌లు, వీడియో సర్వైవలేన్స్ టీమ్, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్ తదితరులకు సమన్వయ శిక్షణ కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి బూత్ స్థాయి వరకు సంబంధించిన సంబంధిత అధికారులకు ఎంసిసిపై త్వరలో శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. సెక్టరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా రూఢీ చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లేకుండా వీటిని బిఎల్వోలు మరొక సారి సరిచూసుకుని పోస్టర్లు, స్టికర్లు తదితర ఉల్లంఘనలు లేకుండా చూడాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి అమలులో ఉంటుందని, ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరిగేలా చూడాలంటే అందరూ అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఎంసిసి అమలుకు వివిధ రకాల బృందాలు ఏర్పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైవలేన్స్ బృందాలు తదితరులు ఏర్పాటు చేయబడ్డాయని తెలుపుతూ ఇప్పుడు అందరూ అధికారులు భారత ఎన్నికల కమిషన్ నియంత్రణలో పనిచేస్తున్నామని గుర్తు పెట్టుకొని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పని చేయాలని సూచించారు. ఒకటికి రెండు సార్లు హ్యాండ్ బుక్ చదివి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికలు, విపత్తులు సమయాల్లో ఎట్టి పరిస్థితిలో పూర్తి బాధ్యతగా తప్పక విధులు నిర్వర్తించాలని తెలిపారు. కౌంటింగ్ పూర్తి వరకు ఎంసిసి కోడ్ అమలు ఉంటుందని తెలిపారు. అలాగే సి విజిల్ ఫిర్యాదులు అందిన 100 నిమిషాల్లో అప్రమత్తమై పరిష్కరించడం జరగుతోందని ఇంకా తక్కువ సమయంలోపు ఫిర్యాదు పరిష్కరించేలా పని తీరు ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు ఉంటే వాటిపై సత్వరమే తప్పకుండా చర్యలు తీసుకుని మరి ఒకసారి పునరావృత్తం కాకుండా చర్యలు పక్కాగా తీసుకోవాలని, జిల్లాలో ఎలాంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు ఉపేక్షించేది లేదని, రాజకీయ పార్టీల ప్రచారంలో ప్రభుత్వ, కాంట్రాక్ట్ తదితర ఉద్యోగులు పాల్గొంటే చర్యలు తప్పక తీసుకోవాలని అన్నారు. చెక్ పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ చెకింగ్ వారి ద్వారా సీజర్ వివరాలు తప్పక ఈఎస్ఎంఎస్ లో నమోదు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసిసి అమలులో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ వార్డు అధికారులు మళ్లీ ఒక సారి క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎంసిసి ఉల్లంఘనలు ఉంటే వాటిపై చర్యలు తీసుకుని రెండు మూడు రోజుల్లో ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా చర్యలు తీసుకోవాలని, సంబంధిత మండల, మునిసిపల్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల అయ18న విడుల చేయడం జరుగుతుందని, ప్రజలను మభ్య పెట్టే చర్యలు ఎవరైనా మద్యం, నగదు ఎలాంటి వాటితో ప్రలోభ పెడుతుంటే వారిపై తప్పకుండా సంబంధిత బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చి ఇరవై రోజులు దాటిందని, పూర్తి స్థాయిలో ఎం సి సి అమలు కావాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల ఏర్పాటు ఉండాలని అన్నారు. భారత ఎన్నికల కమిషన్, ఆం.ప్ర చీఫ్ ఎలెక్టోరల్ అధికారి అందరూ తిరుపతి జిల్లా ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక పరిశీలన ఉందని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అప్రమత్తంగా తమ విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. తిరుపతి జిల్లాలో ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిఎం స్మార్ట్ సిటీ చంద్రమౌళి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు చెన్నయ్య, చరణ్ రుద్రరాజు, సూర్య నారాయణ, ప్రసాద రావు, మురళీకృష్ణ, వివిధ ఎన్నికల బృందాల అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

# సంక్షేమానికి పెట్టింది పేరు టీడీపీ...

**- సంపద సృష్టించడం అభివృద్ధి సాధించడం టిడిపికే సాధ్యం**

**- ప్రజాదరణ చూసి ఓర్వలేకనే వైసీపీ విమర్శలు**

**- చిత్తూరు టీడీపీ నాయకులు**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** సంక్షేమానికి పెట్టింది పేరు... తెలుగుదేశం పార్టీ నేనని, సంపద సృష్టించడం, అభివృద్ధి సాధించడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమవుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, చిత్తూర్ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గమళ్ల ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబులు చెప్పారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన సూపర్ సెక్స్ పథకాలను అమలుపరచలేదని వైసిపి చేస్తున్న ఆరోపణలు అర్థం లేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రం ఆర్థిక సంక్షేమంలో ఉన్న అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతోపాటు రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సైతం చేపట్టిన సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పరంగా ఎక్కడ ఒక ఇటుక రాయి కూడా వేయలేని దుస్థితి నెలకొందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 72 శాతం పోలవరం పనులు పూర్తికాగా ఈ ఐదేళ్లలో వైసీ ప్రభుత్వం మిగిలిన 28 పనులు కూడా చేయలేకపోయింది అని ఆరోపించారు. చంద్రబాబునాయుడు ముందు చూపు చొరవతో రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి అనేకమందికి ఉపాధి అవకాశాలు దక్కాయని, ఈ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రాకపోగా ఉన్న పరిశ్రమల సైతం మూతపడ్డాయి అన్నారు. సంక్షేమం అభివృద్ధి సమతుల్యంగా తీసుకొచ్చే శక్తి సామర్థ్యాలు తెలుగుదేశం పార్టీకే ఉన్నాయన్నారు. అభివృద్ధి సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబునాయుడు అని, ఆయనపై నమ్మకంతోనే అనేకమంది పెట్టుకుని పెట్టడానికి ముందుకు వస్తారని దీనికి తోడు కేంద్రం కూడా నిధులను సమకూర్చుందన్నారు. ఆదాయ వనరులను పెంచుకోవడంలో చంద్రబాబు నాయుడు సమర్థుడని తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉండడంతో పెన్షన్లను కూడా సక్రమంగా ఇవ్వలేక వైసిపి కాలయాపన చేస్తూ టిడిపి పై అపవాదులు వేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం తీరుతో రుణ పరిమితి కూడా మించిపోయిందని తద్వారా రుణాలు ఇవ్వడానికి ఎవరు ముందుకు రావడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే 4000 పెన్షన్ ఇవ్వడంతో పాటు ఇసుకను ఉచితం చేస్తామన్నారు. కరెంట్ చార్జీలను ఎట్టి పరిస్థితుల్లో పెంచే ప్రసక్తి లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయలేదని వైసిపి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీకి వస్తున్న జన ఆదరణ చూసి వైసిపి నేతలు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలిగే శక్తి ఒక తెలుగుదేశం పార్టీకి ఉందని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్నికల్లో అరాచక పాలనకు స్వస్తి చెప్పి అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలు మక్కువ చూపాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, సప్తగిరి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, సునీల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాల చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరు-డిప్యూటీ సీఎం



**పలువురు టిడిపి నాయకులు వైసీపీలో చేరిక**

**నారాయణస్వామికి గజమాలతో సత్కారం**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్...** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ బహిరంగ సభ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వి అబద్ధాల వాగ్దానాలని ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరని డిప్యూటీ సీఎం దుయ్యబట్టారు. గతంలో అబద్ధాల వాగ్దానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చివరికి హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని నారాయణస్వామి తీవ్రంగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఒకసారి హామీ ఇస్తే ఖచ్చితంగా అమలు చేసే బాధ్యతను తీసుకుంటారని ఆయన అన్నారు. నవరత్నాలు ప్రవేశపెట్టి ఐదు సంవత్సరాల కాలంలోనే వాడిని పూర్తిగా నెరవేర్చి ప్రజలకు అందించిన ఘనత జగన్మోహన్రెడ్డిదేనని ఆయన అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తన కుమార్తె కృపా లక్ష్మిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని డిప్యూటీ సీఎం కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఆదరించిన విధంగానే తన కుమార్తెను ఆదరించాలని ప్రజలను కోరారు. వెదురు కుప్పం మండల ప్రజలకు రుణపడి ఉన్నానని, ఇంకా అభివృద్ధి పరచి రుణాన్ని తీర్చుకోనున్నట్లు చెప్పారు. అనతి కాలంలోనే పచ్చికాపలములో డిగ్రీ కళాశాలను మంజూరు చేపించి వాటి భవనవసతికి నిధులు సైతం మంజూరు చేపించానని, ఎన్నికలైనా వెంటనే భవన నిర్మాణాలు పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చారు. దేశం పార్టీ నాయకుల నడవడిక నచ్చలేక వైసీపీలోకి-మాజీ సర్పంచ్: తాను గత 30 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్నానని, కానీ ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అనుచరిస్తున్న నాయకుల నడవడికను జీర్ణించుకోలేక వైసీపీ పార్టీలో చేరినట్లు వెదురుకుప్పం మాజీ సర్పంచ్ బత్తల చిరంజీవి రెడ్డి అన్నారు. తాను గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండి తెలుగుదేశం పార్టీ విజయానికి శాయశక్తుల కృషి చేశానని, కానీ వారం క్రితం జీడీ నెల్లూరు టిడిపి అభ్యర్థి థామస్ తో మాట్లాడడం జరిగిందన్నారు. కానీ తనతో పాటు ఉన్న నాయకులకు సముచిత స్థానం ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. వీటన్నిటికీ ఓకే చెప్పిన థామస్ రెండు రోజుల క్రితం వెదురుకుప్ప గ్రామానికి వచ్చి కొంతమంది కార్యకర్తల మాటలు విని తనను, తన అనుచరులకు తెలియజేయకుండా సమావేశం నిర్వహించి వెళ్లడం జరిగిందని దీంతో ఒంటెద్దు పోకడలను నమ్ముకున్న థామస్ను నమ్మలేక నారాయణస్వామి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకోవడం జరిగిందని ఆయన వివరించారు. వెదురుకుప్పంలో వైసీపీ సత్తాను నిరూపించుకుంటామని చిరంజీవి రెడ్డి అన్నారు వెదురుకుప్పం సమావేశంలో క్రేన్ సహాయంతో గజమాలను నారాయణస్వామికి వేసి అభిమానాన్ని చాటుకున్నారు. భారీ స్థాయిలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, వెదురుకుప్పం ఎంపీపీ నాగరాణి, ఎంపీటీసీ సభ్యురాలు రాధిక పురంధర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్ శిల్ప, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు పేట ధనుంజయ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు రామయ్య, ముని కృష్ణారెడ్డి, భీమశంకర్ రెడ్డి, గురువారెడ్డి, బొజ్జ రెడ్డి, బొమ్మేపల్లి సర్పంచ్ గోవిందయ్య, వైసీపీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తిలో టీడీపీ-జనసేన-బీజేపీ ఒకే కుటుంబం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మధు ఆడిటోరియంలో టీడీపీ, బీజేపీ పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థులు తిరుపతి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్, శ్రీకాళహస్తి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి, తిరుపతిలో మన ఉమ్మడి అభ్యర్థులు గెలుపుకోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలనీ, శ్రీకాళహస్తిలో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ క్యాడర్ కు పిలుపునిచ్చారు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కోలా ఆనంద్ మా కుటుంబంతో అతిదగ్గర మనిషి అని, నాకు జనసేన, బీజేపీ రెండు కళ్ళు అని తెలిపారు, శ్రీకాళహస్తిలో ఎన్డీఏ భారీమెజారితో గెలవాలని దానికి మన క్యాడర్ అంతా కలిసి పనిచేయాలని తెలిపారు. తిరుపతి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వరప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ప్రజాప్రతినిధుల విలువ తెలియని వైసీపీ ఎమ్మెల్యే ని ఓడించాలని, శ్రీకాళహస్తి లో బొజ్జల సుధీర్ రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థి గా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు చంద్రప్ప, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, కంద్రిగ ఉమ,మెలగరం సుబ్రహ్మణ్యం రెడ్డి, చెంచయ్య నాయుడు, మిన్నల్ రవి,వెంకటాచలం, కొన్నలి రమేష్, పెటా బాలాజీ, మునిరత్నం, హరిబాబు, రవీంద్రారెడ్డి,లకమనేని మధు, రవేంద్రబాబు,వినయ్, బీజేపీ మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజులును బీసీడీ గ్రూప్ నుండి బిసిఏగా మార్చాలి



**ముది రాజ్ సంఘం అధ్యక్షులు వై వి రమణయ్య**

**శ్రీకాళహస్తి,మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ముదిరాజ్ ల ఐక్యమత్యానికి సూచకగా ముదిరాజ్ మహా సంకల్పర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వై వి రమణయ్య ఈ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ముదిరాజ్ బంధు సోదరులకు మరియు ఉన్నత అధికారులకు పోలీస్ శాఖ వారికి మీడియా ప్రతినిధులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిరాజ్ కులస్తులను బిసి–డి గ్రూపు నుంచి బిసి – ఏ గ్రూపుకు మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 20 వేలు ముదిరాజ్ జనాభా ఉన్నారని వారు రాజకీయంగా అణచివేతకు గురయ్యారని వారిని అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఇకనైనా ముదిరాజ్ కు జనాభా ప్రాతిపదికన రావలసిన ప్రత్యక్ష మరియు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలను ఈ సందర్భంగా కోరారు. శ్రీకాళహస్తి తిరుపతి పుణ్యక్షేత్రాలకు వచ్చే ముదిరాజ్ కులస్తుల కోసం ముదిరాజ్ భవన నిర్మాణం కోసం గత 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాము నిన్ను కనీసం ఇప్పుడైనా ముదిరాజ్ భవన నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలాన్ని భవన నిర్మాణానికి సంబంధించిన నిధులను సమకూర్చాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజులు విద్యారంగంలో తమ పిల్లలను ఉన్నత చదువులను చదివించాలని వ్యాపార రంగంలో అత్యంత శిఖరాలను చేరుకోవాలని గ్రామాల్లో ఉన్న ముదిరాజులు ఐక్యమత్యంగా ఉండి ఒకరినొకరు సహకరించుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలని రానున్న రోజుల్లో ముదిరాజ్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ యువత అధ్యక్షులు హక్కుల గురుమూర్తి మాట్లాడుతూ ముదిరాజ్ యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ముఖ్యంగా విద్యా రంగంలో నైపుణ్యతను ప్రదర్శించాలని యువత చెడు అలవాటులకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కపిల్ కోశాధికారి గోవిందస్వామి కోటేశ్వరరావు ఆర్ సుబ్రహ్మణ్యం కే ఈశ్వర్ అయ్యప్ప పిల్లారి అమరావతి నాగలక్ష్మి ఆకుల సునీత పద్మశ్రీ లోకేష్ రాజా సతీష్ నరేంద్ర శీను తిరుపాల్ బత్తినయ్య చిన్న నాగరాజు శ్రీను అయ్యప్ప ముని రాజా పవన్ కోటి వేణు గురు శేఖర్ దేసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు



వైయస్సార్ పార్టీలో చేరుతున్న టిడిపి కార్యకర్తలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం రాజులకండ్రిగ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబాలు, వారి అనుచరులు సోమవారం ఎమ్మెల్యే కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎన్ సోమశేఖర్ నాయుడు, సి.శంకర్ రాజుతదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డి గారిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. గున్నేరి కిషోర్ రెడ్డి సర్పంచ్ చంగల్ రాజు, మని రాజు, ఎం సురేష్, ఎర్రమ రాజు, సుబ్బరాజు, జె చెంగముని రాజు, తదితరులు ఉన్నారు.

# వైసీపీ నుంచి కొనసాగుతున్న వలసలు బాట

**పవన్ సిద్ధాంతాలు నచ్చే జనసేనలోకి వచ్చా..ఆళ్వారు మురళీ**

**200 మందికి కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించిన ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల రాకతో వైసిపి నుంచి జనసేన పార్టీలోకి ప్రజలు వలస బాటపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నగర పరిధిలోని 6,7,8,45,46,47,48,49 వార్డుల ప్రజలు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు వచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆల్వార్ మురళి ఆయనతోపాటు రెండు వందల కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆల్వార్ మురళికి జనసేన కండువా కప్పి తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సాదరంగా ఆహ్వానించారు. ఆళ్వారు మురళీ లాంటి నాయకులు జనసేనలోకి రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చెప్పారు. జనసేన ఎన్నికల గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని పార్టీ శ్రేణులను కోరారు. పవన్ కళ్యాణ్ ను సిద్ధాంతాలను చూసి తిరుపతి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన ఆల్వార్ మురళి మాట్లాడుతూ పవన్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి వాటిలోకి వచ్చానని, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు గెలుపు లక్ష్యంగా తిరుపతిలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గజమాలతో సత్కరించి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. శైలు, రవీంద్ర, గురవయ్య, మధు, రాజేంద్ర, కృష్ణ మూర్తి, బండ్ల లక్ష్మీపతి, సరోజమ్మ, భారతి పాల్గొన్నారు

# గిరిజనులను ఆదుకున్న ఘనత టీడీపీదే



**తిరుపతి ఎస్టి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సుబ్బయ్య**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి, ఈ సమావేశంలో ఎస్టి సెల్ పార్లమెంటు అధ్యక్షులు సుబ్బయ్య మాట్లాడుతూ మొదటినుంచి గిరిజన ఆదుకున్న ఘనత అలనాటి తమపార్టీ ఆవిర్భాకర్త అధినాయకుడు నందమూరి తారక రామారావుకి దక్కిందని, తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు రోజు నుంచే అనేక సంక్షేమ పథకాలతో గిరిజన ఆదుకున్నారని, అదే తరహాలో పూర్వపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తను అధికారంలో ఉన్నప్పుడు గిరిజనులకు సంక్షేమ పథకాలు గిరిజా పుత్రిక పేరిట 50,000 విదేశీ ఉన్నత పేరిట పది లక్షల రూపాయల పేరిట ప్రవేశాఎట్టిన ఘనత తమ నాయకుడు, నారాచంద్రబాబు నాయుడుకే దక్కింది ని, నారాచంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ ర్థం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, గిరిజనులను ఆదుకున్నారని ,అదేవిధంగా ఉచిత కరెంటు ,తాండాలను ఏర్పాటు చేసి గిరిజన అభివృద్ధికై కృషి చేశారని తెలియజేశారు, ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ ంలో గిరిజనులు అనేక కష్టాలను ఎదుర్కొం టు న్నారని, ఈ ప్రభుత్వ హయాంలో ఎక్కడ గిరిజను లకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని ,వారి అ భివృద్ధికై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేసిన దాఖలాలు కనపడటం లేదంటూ ధ్వజ మె త్తారు, ఆనాడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ,గిరి జనులకు నేను ఉన్నాను నేను విన్నాను అని నినా దంతో గిరిజనులు నమ్మబలికి, రాష్ట్రంలో ఉన్న గిరి జనుల 42 లక్షల ఓట్లతో అధికారంలోకి వచ్చి, గిరిజనులు ఉక్కుపాదంతో తొక్కిన ఘనత అపధర్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన తెలియజేశారు, ఇకనైనా గిరిజనుల అప్రమ త్తమై, ఎవరు గిరిజనుల అభివృద్ధికై కృషి చేస్తారో, అ లాంటి నాయకులను ఎన్నుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సెల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వి. రమేష్ ,శ్రీకాళహస్తి మండలం నాయకులు, టీ .మనీ, రామకృష్ణ ,సురేష్, సుమన్, పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలం ప్రచారానికి బ్రహ్మరథం

### అడుగడుగునా ప్రజానీరాజనం ... హాజరైన టిడిపి బిజెపి జనసేన నాయకులు



**పుత్తూరు, మేజర్ న్యూస్:**సత్యవేడు నియోజకవర్గం కూటమి ఉమ్మడి టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం తొలి అడుగు ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సోమవారం మండల టిడిపి అధ్యక్షులు ఎన్ భాస్కరన్, బిజెపి జనసేన నాయకులు కార్యకర్తల సమక్షంలో పాలమంగళం ఉత్తరం, మండల కేంద్రమైన నారాయణవనంలోని సాలి వీధి గ్రామాలలో గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రజలు మహిళలు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ హారతులు పడుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనేటి అది మూలం ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని, నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యమన్నారు. కూటమి ఉమ్మడి టిడిపి అభ్యర్థి కోనేటి అది మూలంకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కు కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానికుడైన కోనేటి ఆదిమూలం కు పార్టీలకు అతీతంగా ప్రజలు, నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలిపి ప్రచారంలో పాల్గొన్నారు. మండల టిడిపి అధ్యక్షులు భాస్కరన్, మాజీ ఎంపీపీ



గోవిందస్వామి, మాజీ ఎంపీపీ భక్తవత్సలం , వైసీపీ సుబ్రహ్మణ్యం, జిల్లా బిజెపి నాయకులు తంజా మోహన్, సత్యవేడు జనసేన ఇన్చార్జి లావణ్య కుమార్, కే వి బి పురం, పిచ్చాటూరు,టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## వీఆర్ఏ పై దాడి .... పోలీసులకు పిర్యాదు



**చంద్రగిరి, మేజర్ న్యూస్...** ప్రభుత్వ భూమిలో సర్వే చేసేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై పలువురు గ్రామస్తులు దాడి చేసిన సంఘటన చంద్రగిరి మండలంలో సోమవారం జరిగింది. బాధితులు వివరాల మేరకు. చంద్రగిరి మండలం పుల్లయ్య గారి పల్లి రెవిన్యూ గ్రామ లెక్కదాకల బందార్లపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 14 లో రస్తా పరంబోకు స్థలం విస్తీర్ణం 4.68 సెంట్లు భూమి ఉంది. బందార్లపల్లి గ్రామస్తులైన జయకుమార్ అనే వ్యక్తి ఈ స్థలాన్ని ఆక్రమించుకొని మామిడి చెట్లను నాటడం జరిగింది. దీనిపై తాసిల్దార్ అదేశాల మేరకు రెవిన్యూ అధికారులందరూ కలిసి ఈ ఆక్రమణలను తొలగించారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది బయలుదేరుతుండగా రామిరెడ్డిపల్లి విఆర్ఏ శేషాద్రి పై బందార్లపల్లి హరిజనవాడకు చెందిన పలువురు దాడి చేశారు. చేతులు కాళ్లతో కొట్టి నాన్న దుర్భాసలాడారు. దీనిపై చంద్రగిరి రెవిన్యూ అధికారులు చంద్రగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై అనితకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ తాము ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే అక్రమణాలు తొలగించామని, ఇలా గ్రామస్తులు దాడి చేయడం సమంజసం కాదన్నారు. వీఆర్ఏ శేషాద్రిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## నాగేశ్వరరావుకు మోహిత్ రెడ్డి పరామర్శ

**చంద్రగిరి మేజర్ న్యూస్ ...** చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ గడ్డంవారిపల్లికి చెందిన దొమ్మలపాటి నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. సోమవారం ఆయన ఇంటి వద్దకు చేరుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, మెరుగైన వైద్యం కోసం తమ వంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తక్షణ సహాయం కింద రూ.5 వేలు ఆర్థిక సాయం చేసి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వచ్చారు. హర్షిత్ రెడ్డితో పాటు పరామర్శించిన వారిలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు వున్నారు.



## షడ్రుచుల ఉగాది..

**ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలి**
**చంద్రగిరి ప్రజలకు " శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు"**
**తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**చంద్రగిరి , మేజర్ న్యూస్**

షడ్రుచుల ఉగాది ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, ఈ కొత్త తెలుగు ఏడాదిలో సీఎం జగనన్న సంక్షేమ పాలనతో రాష్ట్రం ప్రగతి పథంలో సాగాలని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆకాంక్షించారు. చంద్రగిరి ప్రజలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి " శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షల"ను సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు, అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు, అవ్వ తాతలు అన్ని రంగాల వారు సంతోషంగా ఉండాల ని, అనుకున్న లక్ష్యాలలో విజయం సాధించాలని కోరారు. శ్రీ క్రోధినామ తెలుగు సంవత్సరాదిలో ప్రజా ఆశీస్సులతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మరింత సంక్షేమాభివృద్ధితో సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టనున్నట్లు స్పష్టం చేశారు. కొత్త కలలు, సరికొత్త ఆశలతో ఈ కొత్త సంవత్సరం మీకు ఉప్పొంగే ఉత్సాహాలను, చిగురించే సంతోషాలను, విరబూసే వసంతాలను అందించాలని.. చంద్రగిరి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సాధించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా, మీ సేవకుడిగా భావించి శాసన సభకు పంపే ఎమ్మెల్యే అభ్యర్థిగా, మీ బిడ్డగా మనస్ఫూర్తిగా కోరుకుంట ఎన్నాను.

# అభివృద్ధిలో అట్టడుగున అవిలాల!!

### ప్రతి వీధి, ప్రతి ఇంట్లో సమస్యలే !!...ప్రజల బాధలు కలిచివేస్తున్నాయి!!
### బిబి టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి





**చంద్రగిరి, మేజర్ న్యూస్...**తిరుపతి రూరల్ మండలం, అవిలాల గ్రామ పంచాయతీ అభివృద్ధిలో అట్టడుగున నిలుస్తుందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. సోమవారం మహిళా శక్తికి అండగా కార్యక్రమంలో భాగంగా ఆమె అవిలాల పంచాయితీ, వినాయక నగర్ లో మహిళలతో ప్రత్యేకంగా మహిళా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుపతికి ఆనుకుని ఉన్న అవిలాల పంచాయితీలో సమస్యలు తిష్ట వేశాయని అన్నారు. ప్రతి వీధి, ప్రతి ఇంట్లో సమస్యలు, బాధలు మహిళలు చెపుతుంటే మనసు కలిచివేస్తుందన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్, కాలువలు, డ్రైనేజీ క్లీనింగ్, వీధిల లైట్లు, కూరగాయల మార్కెట్, ఇళ్ల పట్టాలు, త్రాగు నీటి సమస్య, తాగునీరు, దోమల బెడద, అంబేద్కర్ కాలనీలో చక్ర గార్డెన్స్ కాలనీకి స్మశాన వాటిక వంటి సమస్యలు మహిళలు నా దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. 10 ఏళ్ల పాలనలో ఎమ్మెల్యేకు అవిలాల గ్రామస్తుల సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఆదాయం పైన ఉండే ధ్యాస ప్రజా సమస్యలపై లేకపోవడం దురదృష్టకర మన్నారు.

ప్రజలను ఓటర్లుగా కాకుండా మనుషులుగా చూడాలని తెలిపారు. ప్రతి సమస్యకు నా భర్త తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పరిష్కారం చూపుతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మార్పు కోసం, భవిష్యత్తు కోసం, అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని పులివర్తి సుధారెడ్డి మహిళలను కోరారు.

# అవిలాలలలో చెవిరెడ్డి లక్ష్మీకి అపూర్వ ఆదరణ

### మోహిత్ రెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి ... చంద్రగిరిలో అభివృద్ధిని కొనసాగిద్దాం



**చంద్రగిరి మేజర్ న్యూస్...** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీకి అవిలాల పంచాయతీలో అపూర్వ ఆదరణ లభించింది. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మీకి ఘన స్వాగతం లభించింది. 25 ఏళ్ల వయస్సులో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జగనన్న అవకాశం ఇచ్చారని, మీరు కూడా ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెలో జరిగిన అభివృద్ధి పనులను యదావిధిగా కొనసాగించేందుకు మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేని చేయాలని కోరారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మోహిత్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి గడపలో ఎన్నికల ప్రచార కర పత్రాలను అందించిన చెవిరెడ్డి లక్ష్మీ తన బిడ్డను ఆదరించాలన్నారు. గుమ్మం ముందుకు వచ్చిన ఆమెకు హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికిన మహిళలు తప్పకుండా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్ రెడ్డి

## ముస్లింల ఐక్యతతో
# జగన్ నాయకత్వాన్ని బలపరచాలి
## ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సోమవారం రాత్రి షాదీమహల్ నిర్వహించిన ఇఫ్తార్ విందుతో ముస్లింలలో ఐక్యత వెల్లువరిసింది. ముస్లిం నేతలు ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందుకు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులను అలింగనం చేసుకుంటూ వారి పట్ల తన ఆత్మీయతను చాటారు. ఈ సందర్భంగా ఆయన' మీడియాతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముస్లిం మైనారిటీలకు ప్రాధాన్యత శ్రీ కల్పిస్తూ వారికి సముచిత స్థానం కల్పించి ఆదరించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి అని తెలిపారు. ఇదే తరహాలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 139 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ముస్లింలకు 8 శాతానికి పైగా సీట్లు కేటాయించి వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. నమ్మకానికి ముస్లింలు దిక్సూచి లాంటి వారిని, ఇచ్చిన మాటకోసం నిలబడి నమ్ముకున్న వారిని ఆదరించే మనస్తత్వం కలిగిన వారని కొనియాడారు. ఆధ్యాత్మిక తిరుపతి కేంద్రలో హిందూ, ముస్లింల మతసామరస్యం వెల్లువిరుస్తోందని తెలిపారు. సంక్షేమ సారథి జనరంజక పాలన పట్ల యావత్ ప్రజానీకం ఆకర్షితుడై సంక్షేపాలన కోసం మళ్లీ జగనన్నను ఆశీర్వదించనున్నారన్నారు. ముస్లింలు సైతం ఐక్యతతో జగన్మోహన్ నాయకత్వాన్ని బలపరిస్తున్నారని స్పష్టం చేశారు. దీంతో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ పార్టీ రాష్ట్రంలో తిరుపతిలోనూ విజయదుంధబి మ్రోగించనుందని స్పష్టం చేశారు. ముస్లింల తోడుగా నిలిచి వార సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చిరు. రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరుల రంజాన్ ప్రార్థనల కోసం ప్రతి ఏడాది ఈద్గా మైదానంలో మౌళిక సదుపాయాలను మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు. చేసేదని, అయితే ఎన్నికల కోడ్ నేపథ్యంలో కార్పొపరేషన్ వసతులు చేపట్టలేని పరిస్థితి ఉందన్నారు. అయితే ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ రోజున ఈద్గాలో చేపట్టే ప్రార్థనల కోసం అవసరమైన సదుపాయాలను భూమన కుటుంబం అందిస్తుందని మీడియాతో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నేతలు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్.బాబు, కో ఆప్షన్ సభ్యుడు ఎస్.ఖాదర్బాషా, వక్ఫ్బర్డు డైరెక్టర్ శ్రీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, జిల్లా అధ్యక్షుడు సిరాజ్ భాషా, ఇమామ్ సాహెబ్, ఇమ్రాన్, చోటా సాహెబ్, గఫూర్, రఫీ హిందూ స్థానీ, రఫీ, సలీం భాషా, అల్లాబక్ష్, వివిధ మసీదులు ఇమామ్లు, ముత్తవల్లిలు, మత పెద్దలు, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కోనేటి ఆదిమూలం

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**పలమనేరు మేజర్న్యూస్:** పట్టణంలోని మదనపల్లి రోడ్ లో ఉన్న ఓ కళ్యాణ మండపంలో సోమవారం సాయంకాలం పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బి.వి.ఎం శివశంకర్ఆధ్వర్యంలోఇఫ్తార్ విందు కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మైనారిటీ ముస్లిం సోదరులు 500 మందిపాల్గొన్నారు. ఇఫ్తార్ విందుకార్యక్రమంలోముస్లిం సంప్రదాయ ప్రకారంతలకు టోపీ ధరించిప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిబి.వి.ఎం శివశంకర్ విలేకరులతో మాట్లాడుతూ... అల్లా దీవెనలు అందరికీఅందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫైరోజ్, సుధాకర్, రవీంద్రారెడ్డి, కరుణానిధి, సుధాకర్, మణి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కోనేటి ఆదిమూలం

# నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలి

### సమన్వయ లోపాలను సరిదిద్దుకొని ప్రచారంలో పాల్గొనాలి
### సమన్వయ సమావేశంలో ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** రానున్న ఎన్నికల్లో గెలిపి దిశగా నితిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని సమన్వయ లోపాలు ఏమైనా ఉంటే సర్దుకొని ప్రచారంలో టిడిపి జనసేన బిజెపి నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని అసెంబ్లీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఓ ప్రైవేటు హోటల్లో ఉమ్మడి నియోజకవర్గస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు ఏర్పాటు చేసుకున్న అజెండాలోని అంశాలను రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నగర స్థాయి నాయకులు, కార్యకర్తలతో పాటు క్లస్టర్ ఇంచార్జిలు అనుబంధ సంఘాల అధ్యక్షులకు వివరించారు. అనంతరం అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ తో పాటు కొత్త ఓటర్ల నమోదుకు ఇతర ప్రాంతాల్లో నివసించే ఓటర్లను కలుసుకొని వివిధ అంశాలపై ఉమ్మడి పార్టీ నాయకులతో కలిసి పని విభజించి ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు. ప్రచారంలో పార్టీ హామీలతో పాటు ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజలకు చేరువలో ఉండాలని ఆయన తెలిపారు అలాగే ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థుల గుర్తులు ఓటర్లకు తెలియజేసి అవగాహన తీసుకురావాలని చెప్పారు. అనంతరం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరు కూడా తగినంత ఆశాజనకంగా లేదని కొంతమంది అసంతృప్తితో కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని, దీనిపై పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని తన అభిప్రాయంగా తెలియజేశారు. అంతేకాకుండా వైసిపి అరాచకాలకు స్వస్తి పలకడానికి ఎన్డీఏ కూటమి గెలిపించుకుంటే రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలికిన వారమవుతామని ఆయన తెలిపారు. అనంతరం తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విపక్షాల నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని, చాలక ప్రస్తుతం బైండోవర్ కావాలని నోటీసులు పంపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అయితే వైసిపి వారిపై ఎన్ని కేసుల్లో బైండోవర్ నోటీసులు పంపారు. వైట్ పేపర్ ను మీడియాకు రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ బైండ్ ఓవర్ కేసులపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ లను కలిసి వారికి వినతి పత్రం అందించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలంటే అధికార పార్టీకి అడుగుకు మడుగులుత్తుతున్న అవినీతి అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన వరప్రసాద్ లను అరణి శ్రీనివాసులు గెలిపించి మోడీ పవన్ చంద్రబాబు లకు బహుమతిగా అందించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పెనుబాల చంద్రశేఖర్, పొన్నగంట భాస్కర్, టిడిపి నాయకులు ఆర్చి మునికృష్ణ, ఆనంద్ గౌడ్, విజయలక్ష్మి, జనసేన రాజేష్ యాదవ్, చేజర్ల మనోహర్ ఆచారి, చంగయ్య, జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు భరోసానిచ్చేందుకే 'జయహో బీసీ'

**కుప్పం, మేజర్ న్యూస్:** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహో బీసీ కార్యక్రమం నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.కుప్పం మండల పరిధిలోని మల్లానూరులో సోమవారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వచించారు. ఈ సందర్భంగా టీడీపీ బిసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్ 24% తగ్గించారని



విమర్శించారు.ఈ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత బీసీలు మనోభావాలు దెబ్బతీసే విధంగా భౌతిక దాడులు,ఆస్తుల ధ్వంసం, చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకుంటే మళ్లీ 34% శాతానికి బీసీల రిజర్వేషన్లను పెంచుకొని నామినేట్ పోస్టుల్లో కూడా 34 శాతం రిజర్వేషన్ అమలును సాదించుకోవచ్చు అన్నారు.అదే విధంగా భారతదేశంలోనే ఎవరు ఆలోచించని విధంగా మన బీసీలకు ప్రత్యేక చట్టాన్ని ఆంధ్రప్రదేశ్లో మన బీసీ చట్టాన్ని తెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,నియోజకవర్గ ఇంచార్జ పి.ఎస్మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జె.ఎం.సి మురళి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్,మాజీ ఎంపిపి సాంబశివం, క్లస్టర్ ఇంచార్జ్,రామచంద్ర, ఏ.వి రవి,తెలుగు యువత నాయకులు, చెక్కునత్తం మణి, జె.కే సంతోష్,పార్థ,అశోక్ సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

**పుత్తూరు, మేజర్ న్యూస్** :జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని కూటమి ఉమ్మడి టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. సోమ వారం నారాయణవనం హరి ఫంక్షన్ హాల్ లో సిట్టింగ్ ఎమ్మెల్యే కూటమి ఉమ్మడి టిడిపి అభ్యర్థి కోనేటి అది మూలం ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోనేటి ఆదిమూలం మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ, ప్రైవేటు భూములు అన్యాక్రాంతం అయ్యిం దని, ఇసుక, ఖనిజ, మద్యం దోపిడీలతో మంత్రులు ముఖ్యమంత్రి అనుచరులు దోచుకుంటున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ 4వేల రూపాయలు, మహిళలకు ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం వంటి సూపర్ సెక్స్ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టిడిపి బిజెపి జనసేన పార్టీలు సమన్వయం తో కలిసికట్టుగా పనిచేసి కూటమి ఉమ్మడి అభ్యర్థులైన టిడిపి ఎమ్మెల్యే, బిజెపి ఎంపీలను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి ఉమ్మడి అభ్యర్థుల ను గెలిపించి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను చేసి రాష్ట్రంలోనే అభివృద్ధిలో సత్యవేడు నియోజకవర్గం ను తీసుకువెళ్దా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు భాస్కరన్, బిజెపి జిల్లా నాయకులు తంజా మోహన్, సత్యవేడు జనసేన ఇన్చార్జి లావణ్య కుమార్, పిచ్చా టూరు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఇళం గోవన్ రెడ్డి, కెవిబి పురం టిడిపి నాయకులు రామా నుజ నాయుడు, తెరని జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ గోవిందస్వామి, భక్తవ త్సవం, ఏడు మండలాల టిడిపి బిజెపి జనసేన అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వర్ణముఖి నదిలో విద్యార్థి గల్లంతు

### రెండు గంటల తరువాత లభ్యమైన విద్యార్థి అఖిల్ మృత దేహం



**నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్...**నాయుడుపేట స్వర్ణముఖి నదిలో సరదాగా ఈతకు వెళ్ళిన విద్యార్థి అఖిల్ గల్లంతు అయినాడు.నాయుడుపేట లోతువాని గుంటా కాలనీ వెనుక ఉన్న స్వర్ణముఖి నదిలో సరదాగా ఈతకు విద్యానగర్ లో ఒక ప్రవేట్ కళాశాల లో పాలిటెక్నిక్ కళాశాల లో చదువుతున్న అఖిల్ తన స్నేహితుల కలిసి నది లో దిగ్గాగ నదిలో అఖిల్ గల్లంతు అయినాడు.ఇది గమనించిన స్థానికులు, స్నేహితులు వెంటనే నది లోకి దిగి అఖిల్ కోసం తీవ్రంగా గాలించారు.సమాచారం అందుకున్న స్థానిక సీఐ శ్రీనివాసులు రెడ్డి ఘటన స్థలంకు చేరుకొని స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది తో కలిసి రెండు గంటల పాటు నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టేకలేకు రెండు గంటల తరువాత లభ్యమైన గల్లంతు అఖిల్ మృతదేహం ను ఒడ్డుకు చేర్చారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

## జిల్లా మైన్స్ అధికారిని సమాచారం కోరిన ఎండిఎల్ వెల్ఫేర్ అసోసియేషన్



**గూడూరురూరల్ .మేజర్ న్యూస్** .గత కొంతకాలంగా క్వార్ట్జ్ వ్యాపారం పైన ప్రవేట్ వ్యక్తుల గుత్తాధిపత్యం నేపథ్యంలో ఎండియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సోమవారం . జిల్లా మైన్స్ అధికారి ని కలిసి వివిధ రకాల సమాచారం అడిగినారు.అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు వారి అనుచరుల ద్వారా ఎవరైనా క్వార్ట్జ్ వ్యాపారం చేయాలంటే .సిండికేట్ నడుపుతున్న ఆ ప్రైవేట్ వ్యక్తులకు అక్రమ "శిస్తూ" కట్టవలసి వస్తుందని.ఈ అన్యాయాన్ని ప్రభుత్వాధికారులు కూడా ఏమీ చేయలేకపోవడం అత్యంత దారుణమైన విషయమని.ఈ క్రమంలో జిల్లా మైన్స్ అధికారుల ద్వారా కొంత ముఖ్యమైన సమాచారాన్ని సేకరించడం కోసం. నేడు ఎండియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా సమాచారాన్ని తీసుకున్నారు..

## షేక్ సలీమ్ ఆధ్వర్యంలో భారీగా వైసీపీలో చేరిక




**గూడూరు రూరల్. మేజర్ న్యూస్**.గూడూరు పట్టణంలోని 29,30వార్డులలో షేక్ సలీం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుండి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ లోకి 150మంది చేరారు వారికి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ వై.యస్.ఆర్.కాంగ్రెస్ గూడూరు నియోజకవర్గ జే.సి.యస్.ఇంఛార్జ్ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాంద్ర నారాయణరెడ్డి, చింతం రెడ్డి సురేష్ రెడ్డి ,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పూర్ణచంద్ర,జలీల్ మరియు ఇతర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటు పాలెం. నెలటూరు వైసిపి ఎన్నికల ప్రచారం



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు మండలంలోని పోటు పాలెం. పురిటి పాలెం. నెలటూరు ప్రాంతాలలో .సోమవారం సాయంత్రం వైఎస్ఆర్ వైఎస్ఆర్సిపి గూడూరు నియోజకవర్గపు అభ్యర్థి మురళీధర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎద్దల నరేంద్ర రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారం ను నిర్వహించినారు .పోటు పాలెం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి మే రీగా మురళీధర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రచార రథం మీద నుండి ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యమని ఓటర్లను అభ్యర్థించారు. మల్లు విజయ్ కుమార్ రెడ్డి . కొండూరు సునీల్ రెడ్డి .ఎంపీపీ బూదూరు గుంˆవయ్య . జయంపు వేణు రెడ్డి. ఫణీంద్ర రెడ్డి వెడిచర్ల శ్రీనివాసులు రెడ్డి. తిమ్మసముద్రం శ్రీనివాసరెడ్డి. కృష్ణయ్య స్థానిక పోటు పాలెం ు కార్యకర్తలు పాల్గొన్నారు.